https://epaper.kalamnigha.in

# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: గురువారం 29, ఫిబ్రవరి 2024

సంపుటి: 13, సంచిక: 330, పేజీలు: 8, వెల: 4

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam







## ఐదుగురు ఐఏఎస్‌ల బదిలీ


**ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి**



హైదరాబాద్ ఫిబ్రవరి 28(నిఘా న్యూస్) తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. మెదక్ కలెక్టర్‌గా రాహుల్ రాజ్, ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా స్నేహ శబరీశ్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బీహెచ్ సహదేవ్‌రావు, హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా హేమంత కేశవ పాటిల్ నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## మూసి కబ్జాలపై మౌనమెందుకు?

**భూకబ్జాల కోసమే 111 జీవో ఎత్తేశారు**
**మూసి ప్రక్షాళన పేరుతో డబ్బులు వృధా చేస్తున్నారు**
***తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి**



హైదరాబాద్ ఫిబ్రవరి 28(నిఘా న్యూస్) హైదరాబాద్ లోని మూసి పరివాహక ప్రాంత భూములు కబ్జాలకు గురవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆ భూములను పేదప్రజలకు అద్దెకు ఇవ్వడం లేదా అమ్మడం జరుగుతుందని దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. అంబర్ పేట నియోజకవర్గంలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రక్షాళన పేరుతో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి డబ్బులు వృథా చేసిందని ఫైర్ అయ్యారు. వందల ఎకరాలను కబ్జా చేసి 111 జీఓ ను ఎత్తివేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం భూములను ఆక్రమించి అగాడాలకు పాల్పడిరదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీ నాయకులతో కలిసి లండన్ వెళ్తుందని విమర్శించారు. అక్కడి నదిని చూపించి దానిలాగా ప్రక్షాళన చేస్తామని చెప్తున్నారని అసలు నగరంలో మూసీ పరివాహక ప్రాంతాలను ఆక్రమించిందే మజిలీస్ పార్టీ అని ఆరోపించారు. హైదరాబాద్ ను రక్షించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి చెప్పారు. ఇందుకు ప్రజలంతా ముందుకు రావాలన్నారు.





# మా పొత్తు అధికారం కోసం కాదు

## రాష్ట్రాన్ని కాపాడేందుకే పొత్తు

- రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీని ప్రజలు తరిమికొట్టాలి
- వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకం
- వైసీపా దొంగలపై టీడీపీ-జనసేన శ్రేణులు పోరాడాలి
- తెలుగు జన విజయకేతనం' ఉమ్మడి సభలో

ఫిబ్రవరి28(నిఘా న్యూస్): వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ-జనసేన పార్టీలు కలిశాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ఆ పార్టీని ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకమని, వైసీపా దొంగలపై టీడీపీ-జనసేన శ్రేణులు పోరాడాలని సూచించారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'తెలుగు జన విజయకేతనం' ఉమ్మడి సభలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెం సభ చరిత్ర తిరగరాసే సభ అని చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న మొదటి ఎన్నికల ప్రచార సభ ఇదేనన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని చేసిన వారిని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలకమని అందుకే రెండు పార్టీలు

మిగతా 2లో..

## లిక్కర్ కేసు 13కు వాయిదా



న్యూఢిల్లీ ఫిబ్రవరి 28(నిఘా న్యూస్) మహిళలను దర్యాప్తు సంస్థలు ఇంట్లోనే విచారించాలనే అంశంపై భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరగాల్సి ఉంది. అయితే కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణను త్వరగా జరపాలని కవిత తరఫు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మార్చి 13న చూస్తామని ధర్మాసనం తెలిపింది. కాగా, మద్యం కేసులో విచారణకు రావాలని ఈడీ జారీ చేసిన నోటీసులను గతేడాది కవిత సవాలు చేశారు. గతంలో ఆమె పిటిషన్‌ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో జత చేసిన విషయం తెలిసిందే. పిటిషన్లపై విడివిడిగానే విచారణ చేపట్టనున్నట్లు గత విచారణలో జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. మూడు కేసులు వేర్వేరు అని, కలిపి విచారణ చేయడం సబబు కాదని ధర్మాసనం అభిప్రాయపడిరది.

## బీజేపీలో చేరనున్న బిఆర్ఎస్ ఎంపీలు

**ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడానికి రెడీ అయ్యారు**
**నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్**

2 లో..





## గెలుపే లక్ష్యంగా ప్రధాని రాక

నాలుగు, ఐదు తేదీల్లో ఆదిలాబాద్ సంగారెడ్డిల్లో సభలు

2 లో..

## బండిపై కోడిగుడ్లతో దాడి

- నాకు భద్రత అక్కర్లేదు
- పోలీసులు నాతో రావొద్దు
- నా రక్షణను కార్యకర్తలే చూసుకుంటారు
- బండి సంజయ్



2లో..



## ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన జగన్

- అధికారం కోసమే ప్రత్యేక హోదాను వాడుకున్నారు
- పాలక పక్షం ప్రతిపక్షం మోడీకి ఊడిగం చేస్తున్నారు
- జగన్ జనసేన టిడిపి ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు
- అర్హులైన మహిళలకు ఐదు వేల నగదు పథకం
- తిరుపతిలో మార్చి1 కాంగ్రెస్ డిక్లరేషన్ సభ
- మీడియా సమావేశంలో వెల్లడిరచిన షర్మిల

2 లో..

## ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో అవకతవకలు

- విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్
- రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్‌లను కలిపేలా రేడియల్ రోడ్స్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి28(నిఘా న్యూస్): ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ విషయంలో ఎక్కువ ఆలస్యం చేయకుండా వీలైనంత వెంటనే పూర్తి వివరాలు సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు రిపోర్ట్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌పై హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించా రు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండిఎ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. వీటికికు అనుసంధానంగా.. రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మాస్టర్ ప్లాన్`2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలని తెలిపారు. ఇదే సమయంలో..

మిగతా 2లో..

## డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు



**రేపు లేదా ఎల్లుండి కొత్త నోటిఫికేషన్ వెలువడే అవకాశం**
**ఇప్పుడున్న 5,089 పోస్టులకు తోడు మరిన్ని పోస్టులు**
**క్రితం సారి దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని వెల్లడించిన తెలంగాణ ప్రభుత్వం**

2లో..

## విత్తనం నుండి అమ్మకం వరకు చేయి పట్టుకుని రైతులను నడిపిస్తున్నాం

- వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

అమరావతి ఫిబ్రవరి 28(నిఘా న్యూస్) రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం అని సిఎం జగన్ అన్నారు. వరుసగా ఐదో ఏడాది వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో

మిగతా 2లో..



# గెలుపే లక్ష్యంగా ప్రధాని రాక

హైదరాబాద్ ఫిబ్రవరి 28(నిఘా న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. రెండ్రోజుల పాటు ఇక్కడ పర్యటిస్తారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. మార్చి 4, 5వ తేదీల్లో ప్రధాని మోదీ రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించ నున్నారు. మార్చి 4వ తేదీన ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు రానున్నారు. అక్కడి నుంచి నేరుగా అదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. మార్చి 5వ తేదీన సంగారెడ్డి జిల్లాలో మోదీ పర్యటిస్తారు. ఆ తర్వాత తిరిగి ఢిల్లీ వెళ్తారు. కాగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ స్థానాల గెలుపే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ నాయకులు ఇప్పటికే యాత్రల పేరుతో జనాల్లోకి వెళ్లి ప్రాచారం చేస్తున్నారు. అన్ని పార్టీల కంటే ముందే బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి దూసుకుపోతోంది.

## బీజేపీలో చేరనున్న
# బిఆర్ఎస్ ఎంపీలు

హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్) లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడానికి రెడీ అయ్యారు. నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ కాషాయ కండువా కప్పుకోనున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ గత కొద్ది రోజులుగా పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న ఆయన తాజాగా కాషాయ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు. గురువారం బీజేపలో చేరనున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ బీ ఫామ్ పై పోటీ చేసిన పోతుగంటి రాములు కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 1,89,748 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అటు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కూడా పార్టీ అధిష్టానంపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బీజేపీ గూటికి చేరనున్నట్లు సమాచారం. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన బీబీ పాటిల్ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావుపై 6,229 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

## ఔటర్ రింగ్ రోడ్డు
# టోల్ టెండర్లలో అవకతవకలు

మొదటిపేజీ తరువాయి..



అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు రేడియల్ రోడ్లకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ ` 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను ఓ యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని.. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకు రావాలని చెప్పారు. హైదరాబాద్ ఈస్ట్ ` వెస్ట్ అనే తారతమ్యాలు లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. కాగా, తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడిరచారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకు వస్తామని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. త్వరలో విజన్ ` 2050 దిశగా తాము ముందుకు వెళ్తున్నామని అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహానగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఇలా 3 భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని వివరించారు. అందుకు అనుగుణంగానే తాజాగా అధికారుల సమీక్షలో ఆదేశాలిచ్చారు.

# డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు

హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్) తెలంగాణ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. రేపు లేదా ఎల్లుండి కొత్త నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న 5,089 పోస్టులకు తోడు మరిన్ని పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ పేరిట ప్రెస్ నోట్ విడుదల అయింది. 06-09-2023న డీఎస్సీ ద్వారా 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని, కానీ ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం ఆ ప్రెస్ నోట్‌లో పేర్కొంది. తర్వాత కొత్త నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపింది. ఇక్కడ మరో కీలకమైన విషయం కూడా పేర్కొంది. క్రితంసారి దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని... వారి దరఖాస్తులు ఆటోమేటిక్‌గా క్యారీ ఫార్వార్డ్ అవుతాయని తెలిపింది. మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

# బండిపై కోడిగుడ్లతో దాడి

హన్మకొండ ఫిబ్రవరి 28(నిఘా న్యూస్) భాజపా ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో బుధవారం చోటుచేసుకుంది. ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్ అక్కడ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వంగరలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇంటిని సందర్శించారు. అనంతరం ముల్కనూర్ బయల్దేరుతుండగా ఇద్దరు వ్యక్తులు కోడిగుడ్లు విసరడంతో అవి కాన్వాయ్‌లోని మీడియా వాహనంపై పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని భాజపా నేతలు ఆరోపించారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో కోడిగుడ్లతో దాడి జరిగినా వారు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు భద్రత అక్కర్లేదు. పోలీసులు నాతో రావొద్దు. నా రక్షణ మా కార్యకర్తలే చూసుకుంటారని మండిపడ్డారు. ఈ ఘటనతో హనుమకొండ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కాన్వాయ్ పై గుర్తు తెలియని దుండగులు కోడిగుడ్లతో దాడితో పోలీసులు కూడా అలర్ట్ అయ్యారు. భీమదేవరపల్లి మండలం వంగరలో ఘటన జరిగింది. పీవీ నరసింహారావు స్వగ్రామంలో పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి వెళ్తుండగా కాన్వాయ్ పై కోడిగుడ్లు పడటం స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. పీవీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రధానిగా పనిచేసిన ఏకైక నాయకుడు పీవీ నర్సింహారావు అని బండి సంజయ్ అన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని గట్టెక్కించి దేశానికి ఎనలేని సేవలను చేశారని చెప్పారు. అలాంటి వ్యక్తికి భారత రత్న ప్రకటించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. పీవీలాంటి గొప్ప వ్యక్తి చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్య క్రియలు జరపకుండా పీవీ ఆత్మను, ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. పీవీని కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికీ వివరణ ఇవ్వలేదన్నారు. పీవీకి భారత రత్న ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం కూడా వ్యక్తం చేయలేదని విమర్శించారు.

# మా పొత్తు అధికారం కోసం కాదు

మొదటిపేజీ తరువాయి..





కలిసి బరిలో దిగబోతున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసింది రాష్ట్ర ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు కోసమన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టడానికే తాను, పవన్ చేతులు కలిపామని చంద్రబాబు అన్నారు. ఈ రోజు టీడీపీ, జనసేనల పొత్తు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసమేనని అన్నారు. రాష్ట్రంలో ఒక వ్యక్తి అహంకారన్ని చూస్తూ ఉండలేమన్నారు. అందుకే ఈ పొత్తు ప్రజలు కోరుకున్న పొత్తు అన్నారు. 2029కి విజన్ డ్యాక్యుమెంటు తయారు చేశామని చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ కంటే మిన్నగా రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశామన్నారు. పోలవరం ద్వారా ప్రతి ఎకరాలకు నీళ్లుచ్చే సంకల్పంతో ముందుకెళ్లామన్నారు. కానీ రాష్ట్రంలో ఇప్పుడు సైకో పాలన ఉందన్నారు. ఏ సీఎం అయినా అభివృద్ధి పనులతో పాలన సాగిస్తారు కానీ.. జగన్ సీఎం అయ్యాక అరాచకాలతో పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారని చంద్రబాబు అన్నారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారీ పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సొంత చెల్లి మరో పార్టీలో చేరితో సోషల్ మీడియాలో వేధించారన్నారు. జగన్ మానసిక స్థితికి ఈ ఘటనలే నిదర్శనమని, అందుకే వైసీపీని చిత్తుగా ఓడిరచి సైకో నుంచి రాష్ట్రాన్ని విముక్తి కల్పించాలన్నారు. జగన్ గతంలో 25 ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు? తెచ్చారా..? అని చంద్రబాబు ప్రశ్నించారు. కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారన్నారు. ఒక్క రోజుల్లోనే అంతా సర్దుకొని పోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు. జగన్ పాలన ఒక అట్టర్ ప్లాప్ సినిమా.. అలాంటి సినిమాకి సీక్వేల్ ఉంటుందా అని ప్రశ్నించారు. టీడీపీ , జనసేన కూటమి సూపర్ హిట్.. వైసీపీ గుండాలకు తమ సినిమా చూపిస్తామన్నారు. వైనాట్ 175కాదు.. వై నాట్ పులివెందుల అని చంద్రబాబు అన్నారు. అన్ని వర్గాలను జగన్ మోసం చేశారని పవన్ కళ్యాణ్ అన్నారు. సిద్ధం అంటున్న జగన్‌కు యుద్ధం ఇద్దామని అన్నారు. రాష్ట్రంలో ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారు. టీడీపీ-జనసేన కలిస్తేనే ప్రజల భవిష్యత్తు బాగుంటుందని పొత్తు పెట్టుకున్నామని పవన్ అన్నారు. "పర్వతం ఎవరికీ వంగి సలాం చేయదు. గొంతు ఎత్తితే ఒక దేశపు జెండాకు ఉన్నంత పొగరు ఉంటుంది.. మన విజయానికి స్ఫూర్తి జెండా.. అందుకే జెండా పేరుతో సభను ఏర్పాటు చేశాం'' అని అన్నారు. ఏపీలో రోడ్లపై వెళ్లాలంటే రోజులు గడిచి పోయే పరిస్థతి వచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఐదుగురు రెడ్ల కోసం ఐదు కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా ఈ ఐదుగురే పంచాయతీ చేస్తున్నారన్నారు. మిగతా ఏ నాయకులకు ఎలాంటి హక్కులులేవన్నారు. వైసీపీ గుండాలు టీడీపీ, జనసేన నాయకులను ఇబ్బంది పెడితే మక్కెలు విరగొట్టి మంచాన పడుకోపెడతామని హెచ్చరించారు. సీఎం జగన్ మూడు రాజధానులని చెప్పి వాటి అడ్రస్సె లేకుండా చేశారని రఘురామరాజు అన్నారు. దుర్మార్గ పాలనను అంతం చేసేందుకు చంద్రబాబు, పవన్ లు కృష్ణార్జునుల్లా కలిశారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని డ్రగ్స్ కు రాజధానిని చేశారని ఆయన దుయ్యబట్టారు. కొణతల రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ-జనసేనల పొత్తు చారిత్రక అవసరమన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చంద్రబాబు, పవన్ విజయఢంకా మోగిస్తారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి అందరూ కలిసి పని చేయాలన్నారు.


# ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన జగన్



విజయవాడ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్) అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది ఐదు వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు. కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నాం. ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు. కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హోదా గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరాను. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి. ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదు. రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హోదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదు. ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవు. ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా పోయింది. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు

## విత్తనం నుండి అమ్మకం వరకు
# చేయి పట్టుకుని రైతులను నడిపిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. రబీ 2021`22, ఖరీఫ్`2022 సీజన్లకు గాను అర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్బంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మొత్తం 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ చేస్తున్నామని అన్నారు. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూముల సాగు రైతులకు సాయం. 57 నెల్లలో రైతు భరోసా కింద అందించిన మొత్తం రూ.34,288 కోట్లు. మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా రూ.17,500 ఇస్తున్నామని అన్నారు. మన ప్రభుత్వం వేసిన ప్రతీ అడుగూ కూడా రైతులు, రైతు కూలీలు బాగుండాలని వేశాం. క్రమం తప్పకుండా వైయస్సార్ రైతు భరోసా కింద సహాయాన్ని అందించాం. పెట్టుబడి సహాయంగా, రైతన్నకు దన్నుగా ఇది అందించాం. రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతులన్నకున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70 శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యింది. పేద రైతుల పక్షపాత ప్రభుత్వం మనది, దీనికి నేను గర్వపడుతున్నాను. సున్నా వడ్డీ కింద కూడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం.ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదలచేస్తున్న మొత్తం రూ.1,294.38 కోట్లు అందించాం. ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాం. ప్రతీ పథకం దాదాపుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ.12500 బదులు వేయి పెంచి రూ.13500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ.67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనది. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగాము. ప్రతీ సందర్భంలోనూ వారికి తోడుగా నిలిచామని అన్నారు. 9 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ.45వేల మేర మేలు జరుగుతుంది. ఏడాదికి దాదాపుగా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతుల తరఫున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం మనది. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున ఎప్పుడూ బీమా ప్రీమియం చెల్లించలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. రైతులకు ఎక్కడ కష్టం వచ్చినా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. కేవలం ఈ ఐదేళ్లలో మాత్రమే ఇలా జరిగింది. ఇదొక విప్లవాత్మక మార్పు. నష్టం నుంచి రైతు తట్టుకుని నిలబడి తిరిగి పంటలు వేసుకునే పరిస్థితి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విప్లవాత్మక చర్యగా దీన్ని అమలు చేసింది. గ్రామస్థాయి లో రైతు భరోసా కేంద్రాలను పెట్టాం. అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను రైతుకోసం పెట్టాం. రైతులకు ఇ`క్రాప్ చేస్తూ అన్నిరకాలుగా ఆదుకుంటున్నాం. విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ కూడా రైతులను చేయిపట్టుకుని నడిపించాం. ఈ ఐదేళ్లకాలంలో మాత్రమే ఇలా జరిగింది. ఆక్వా రైతులకు రూ.1.5కే కరెంటు ఇస్తూ ఆదుకున్నాం. ఆక్వాజోన్లలో ఉన్న ఆక్వారైతులకు తోడుగా నిలిచాం. పాల సేకరణలో కూడా రైతులకు తోడుగా నిలిచాం. రూ.10`20ల వరకూ రైతులకు అధిక ధరలు వచ్చాయి. పాలసేకరణలో ఈ ఐదేళ్ల కాలంలోనే రైతులకు రేట్లు పెరిగాయి. సహకార రంగంలోనే దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన అమూల్‌ను తీసుకు వచ్చి ఈ రంగంలో పోటీని పెంచాం. తద్వారా రైతులకు మేలు జరిగింది. 100 సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగింది. అప్పటినుంచి రికార్డులు అప్‌డేట్ కాకపోవడం, సబ్ డివిజన్లు జరక్కపోవడం జరిగింది. వివాదాలకు చెక్‌పడుతూ సమగ్ర సర్వే చేపట్టాం. రికార్డులను అప్‌డేట్ చేస్తూ రిజిస్ట్రేషన్ సేవలను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. 34.77 లక్షల ఎకరాల మీద పూర్తి హక్కులను రైతులకు, పేదలకు కల్పించాం. గతానికి, ఈ ఐదేళ్ల కాలానికి తేడా గమనించాలని కోరుతున్నాను. 87,612 కోట్ల రూపాయలు రైతుల రుణాలు మాఫీచేస్తామని చంద్రబాబు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం రావాలంటే బాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. దీంతో రైతులు నమ్మి అధికారం ఇస్తే.. దారుణంగా మోసం చేశారు. బేషరుతుగా రుణాలు మాఫీచేస్తానని చెప్పి చివరకు రుణమాఫీ పత్రాలు ఇచ్చి మోసం చేశారు. చివరకు సున్నా వడ్డీ పథకాన్ని కూడా ఎగొట్టారు. చివరకు మన ప్రభుత్వమే చెల్లించింది. బాబు హయాంలో రైతన్నలు కట్టిన వడ్డీలు, చక్రవడ్డీలే ఏడాదికి దాదాపు రూ.5`6 వేల కోట్లు. అంత దారుణంగా చంద్రబాబు గతంలో మోసం చేశారు. మనం ఈ ఐదేళ్లలో వైయస్సార్ రైతు భరోసా కింద రూ.34వేల కోట్లు ఇచ్చాం. ధాన్యం కొనుగోలుకోసం రూ.65 కోట్లు ఖర్చు చేశాం. ఇదికాక రూ.1.2 లక్షల కోట్లు రైతున్నలకు వివిధ పథకాలు ద్వారా అందించాం అని సిఎం అన్నారు.

# జగన్ ఓ సైకో వచ్చే ఎన్నికల్లో గద్దె దించాల్సిందే

తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి28(నిఘా న్యూస్): త్వరలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ జనసేనలు కలిసి పొత్తు కుదుర్చుకున్న క్రమంలో తాడేపల్లిగూడెం వేదికగా నిర్వహించిన తొలి ఉమ్మడి సభలో జగన్ పాలనా తీరుపై టిడిపి అధినేత చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఫెయిల్యూర్ సినిమాకు సీక్వెల్ ఉండదని, జగన్ ఇక ఇంటిబాట పట్టాల్సిందేనని హెచ్చరించారు. ఇటీవలే 99 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితా సైతం ప్రకటించారు. ఈ క్రమంలో రెండు పార్టీల ఉమ్మడి బహిరంగ సభ 'తెలుగుజన విజయ కేతనం' తాడేపల్లిగూడెం వేదికగా జరిగింది. ఈ సభ వేదికగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సంచలన కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ను సర్వనాశనం చేసేలా వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం కోసం పొత్తు మాత్రమే కాదు అవసరమైతే ఏ త్యాగం చేసేందుకైనా తాము సిద్ధమేనని ప్రకటించారు. స్వార్థ పాలన కోసం రాష్ట్రాన్ని, కులాలు, మతాలు, ప్రాంతాలుగా విభజిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడిరచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 'ఏపీని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలనేదే మా సంకల్పం. అవసరమైతే ఏ త్యాగాలకైనా మేం సిద్ధం. తెలుగు జాతిని ప్రపంచంలోనే నెం.1 స్థానంలో నిలబెట్టేంత వరకు మేం విశ్రమించం. జగన్ ఒక బ్లఫ్ మాస్టర్. పదేపదే అబద్ధాలు చెప్తుంటారు. సొంత బాబాయిని ఎవరు చంపారో జగన్ సమాధానం చెప్పాలి. వైసీపీ వై నాట్ 175 అంటున్నారు. కానీ మేము వై నాట్ పులివెందుల అంటున్నాం. జగన్ తన పాలనలో అందరినీ బాధపెట్టాడు, అవమానించాడు. సినిమా టికెట్ల పేరుతో చిరంజీవి, రాజమౌళిని అవమానించారు. 25 ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్న హామీ ఏమైంది?. మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు ఏమైంది?' అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. టీడీపీ`జనసేన కూటమి సభతో తాడేపల్లి ప్యాలెస్ కంపించిపోతోంది. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీని తరిమికొట్టాలి. టీడీపీ హయాంలో నాడు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు సంపాదించుకున్నాం. ప్రపంచ దేశాలకు వెళ్లి పరిశ్రమలు తీసుకువచ్చాం. రాష్ట్రాన్ని బాగు చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాం. కానీ వైసీపీ వచ్చాక పరిస్థితులు అన్నీ మారిపోయాయి. ఏపీలో సైకో పాలన నడుస్తోంది. త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి. భవిష్యత్‌కు నాంది పలకాల్సిన బాధ్యత మనమై ఉంది. ఎన్నిలకు ముందు ముద్దులు పెట్టిన జగన్.. ఎన్నికల తర్వాత జర్నలిస్టులపై పిడిగుద్దులు కురిపిస్తున్నాడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కామెంట్స్ చేశారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్ర విభజన జరిగింది. 2014లో పోటీ కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని పవన్ కళ్యాణ్ ముందుకొచ్చారు. టీడీపీ`జనసేన సైనికులందరికీ నా ధన్యవాదాలు. ఈ రోజు చరిత్ర తిరగరాసే రోజు. క్రమశిక్షణ కలిగిన తెలుగు తమ్ముళ్లు, యువత వైఎస్సార్ కాంగ్రెస్ దొంగలపై యుద్ధం చేయాలి. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి సిద్ధంగా ఉండాలి. తాడేపల్లిగూడెం సభ చూస్తే తాడేపల్లి ప్యాలెస్ వణికిపోతోంది. రాష్ట్రానికి అత్యంత కీలకంగా మారిన ఈ ఎన్నికల కోసం రెండు పార్టీలు చేతులు కలిపాయి. మాకు కావాల్సింది అధికారం కాదు. రాష్ట్ర భవిష్యత్తే మాకు ముఖ్యం అని చంద్రబాబు నాయుడు అన్నారు. సొంత చెల్లితో జగన్‌కు ఆస్తి, ప్యాలెస్ తగాదాలు ఉన్నాయన్న చంద్రబాబు తల్లి, చెల్లిపై కూడా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడంటే ఆయన ఎలాంటి వాడో అందరూ అర్థం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చంపేశారని ఫైర్ అయ్యారు. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమవిహారి రాష్ట్రం వదిలి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు పవన్ స్వచ్ఛందగా ముందుకు వచ్చారని కొనియాడారు. సీనియర్ నాయకుడిగా తాను, ప్రశ్నించే నాయకుడిగా పవన్ కల్యాణ్ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే చూస్తూ ఊరుకులేం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమిలో ఎవరు ఎక్కువ.. తక్కువ కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల కోసం కలిసి అడుగులు వేస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెంలో తెదేపా`జనసేన ఉమ్మడి సభలో ఆయన మాట్లాడారు. 'తెదేపా`జనసేన దెబ్బకు ఫ్యాన్ ముక్కలై పోవాలి. పొత్తు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి. ఆంధ్రప్రదేశ్ ఇక అన్‌స్టాపబుల్. రాష్ట్రంలో విధ్వంసానికి ఫుల్‌స్టాప్ పడుతుంది. తెదేపా ` జనసేన విన్నింగ్ టీమ్.. వైకాపాది చీటింగ్ టీమ్. తెదేపా అగ్నికి పవన్ వాయువులా తోడయ్యారు. ఈ సభ చూశాక మా గెలుపు ఎవరూ ఆపలేరని అర్థమైంది‘ అని ధీమా వ్యక్తం చేశారు. 'వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకం. వైకాపా దొంగలపై తెదేపా`జనసేన పోరాడాలి. రాష్ట్ర ప్రజల కోసం కుదిర్చిన పొత్తు ఇది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలు మాతో చేతులు కలపాలి. 2029కి విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం. హైదరాబాద్ కంటే మిన్నగా రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశాం. పోలవరం ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే సంకల్పంతో ముందుకెళ్లాం. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు సైకో పాలన ఉంది. ఏ సీఎం అయినా అభివృద్ధి పనులతో పాలన సాగిస్తారు.. జగన్ సీఎం అయ్యాక అరాచకాలతో పాలన సాగిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారు. వైకాపా వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారి పారిపోయే పరిస్థితి వచ్చింది. సొంత చెల్లి మరో పార్టీలో చేరితే సోషల్‌మీడియాలో వేధించారు. జగన్ మానసిక స్థితికి ఈ ఘటనలే నిదర్శనం. అందుకే, వైకాపాను చిత్తుగా ఓడిరచి సైకో నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించాలి. జగన్.. 25 ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు? తెచ్చారా? కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారు. ఒక్క రోజులోనే అంతా సర్దుకొని పోయారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ వస్తుంది. జగన్ పాలన ఒక అట్టర్‌ప్లాప్ సినిమా. అలాంటి సినిమాకి సీక్వెల్ ఉంటుందా? తెదేపా`జనసేన కూటమి సూపర్‌హిట్. వైకాపా గూండాలకు మా సినిమా చూపిస్తాం. తెదేపా`జనసేన విన్నింగ్ టీమ్.. వైకాపా చీటింగ్ టీమ్. వైనాట్ 175 కాదు.. వైనాట్ పులివెందుల? రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో మా వద్ద బ్లూప్రింట్ ఉంది. పెట్టుబడులు తెచ్చి రాష్ట్రంలో సంపద సృష్టించి పేదలకు పంచుతాం.

## రఘువంశీ టూల్స్ స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్




**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్ ను ప్రారంభించడం గర్వకారణం అని రఘువంశీ ఎండీ వంశీ వికాస్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కేంద్రంలో ఇంజిన్ ప్రత్యక్ష పరీక్షను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణ శాఖ మంత్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, డీఆర్ డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డిసమక్షంలో ఈ ప్రయోగం జరిగిందన్నారు. అసెంబ్లీ, టెస్ట్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారన్నారు. రఘువంశీ గ్రూప్ సీఓఓ అరవింద్ మిశ్రా మాట్లాడుతూ ఇది ఏరోస్పేస్ ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా మారాలనే భారతదేశ నైపుణ్యం, సంకల్పానికి నిదర్శనం అన్నారు.

## దేశానికి సర్ సివి.రామన్ సేవలు ఎనలేనివి

### ఛత్రినాక అసిస్టెంట్ ఏసీపీ సిహెచ్.చంద్రశేఖర్




**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సివి.రామన్ అగ్ర గన్యుడని ఛత్రినాక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, జ్ఞాన భారతి మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు అధ్యక్షతన గౌలిపురాలోని జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్ లో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రభుత్వ డిస్టిక్ సైన్స్ హైదరాబాద్ జిల్లా అధికారి సి.ధర్మేంద్రరావు మాట్లాడుతూ మనిషిని మహనీయుడుగా మార్చేది సైన్స్ విప్లమేనని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయన్ ముదిరాజ్ మాట్లాడుతూ 1930లో నోబుల్ బహుమతిని అందుకొని భారతరత్న అందుకున్న సమయంలో సివి.రామన్ చేసిన ప్రసంగం నేటి యువకులకు ఎంతో ప్రేరణగా నిలుస్తుందన్నారు.


## ఊట్కూర్ మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీకి షాక్



**నారాయణపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ వండలలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్లు వార్డ్ మెంబర్లు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కొందరు మాజీ సర్పంచ్ ఊట్కూర్ ప్రకాష్ రెడ్డి అధ్యారంలో ఒక్క వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వంశీచందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ టి సమావేశంలో వంశి చందర్ రెడ్డి బాలకృష్ణ రెడ్డి సంగం బండ గోపాల్ రెడ్డి ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి ఎండి కుర్షీ ఎండీ అర్షాద్ ఎండి జలాల్ మణెమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు


## అబ్బురుపరిచిన చిన్నారుల సైన్స్ ఎక్షిషన్‌లి





**విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** సర్ సి వి రామన్ జయంతి సందర్భంగా సైన్స్ డే వేడుకలు విశాఖ ఇసుకతోట లో గల అక్షర పాటశాలలో చిన్నారులు ప్రదర్శించిన ప్రయోగ నమూనాలను చూపరులను ఆకట్టుకున్నాయి. యూకేజీ నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోలార్ పవర్ కోసం, పంటలు విధానం, గ్రహాలు నడిచే తీరు, రాకెట్ ప్రయగం కోసం పలు రకాలు విధానాలు ను విద్యార్థులు సందరకులకు చిట్టి బుజ్జి మాటలతో వివరించారు... ఈ కార్యక్రమం కు అతిధి గా విచ్చేసిన నాగ సుధ లక్ష్మి విద్యార్థులకు మానవ జీవన విధానం కోసం తెలిపారు. ఈ వేడుకలో స్కూల్ యాజమాన్యం, స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్ కు గిరాకీ తగ్గి తమ పరిస్థితి దయనీయంగా మారిందని దర్జీలు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పోర్ట్ హాస్పటల్ దగ్గర కమ్యూనిటీ హాల్లో ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలరింగ్ మిషన్ సృష్టికర్త ఐజాక్ మెరిట్ సింగర్ కు నివాళులు అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తాము ఎన్నిసార్లు అధికారులకు ప్రభుత్వానికి సామాజిక భవనం కోసం విన్నవించుకున్న కనీస స్పందన లేదన్నారు. సంయుక్త కార్యదర్శి కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 27 ఏళ్ల క్రితం తాము స్థాపించిన తమ సొసైటీ దినదిన అభివృద్ధి చెంది సుమారు 150 షాపులకు చెందిన వెయ్యి మంది సభ్యులు ఉన్నారన్నారు. తమని ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గంటల తరబడి కుట్టు మిషన్ పై కూర్చుని దుస్తులు కుట్టాల్సి రావడంతో టైలర్లకు అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. వెంటనే తమ సొసైటీ సభ్యుల కనీస అవసరాల నిమిత్తం సామాజిక భవనాన్ని మంజూరు చేసి ఇతర రంగాలకు ప్రభుత్వం చేస్తున్న రుణ పథకాలను తమకు వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వి డెంటల్ డైరెక్టర్ రమేష్ కెఎంకె మాట్లాడుతూ తాను కూడా ఒక దర్జీ కుటుంబానికి చెందిన వ్యక్తినని ఎప్పటి నుంచో మిమ్మల్ని కలుసుకోవాలన్న కోరిక ఈరోజు నెరవేరిందని అన్నారు. ప్రస్తుతం టైలర్ల ఆర్థిక స్థితి అంతగా బాగోలేదని వాళ్ళ పరిస్థితి చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. తన వంతు సాయంగా ఒక పేద టైలర్ కు 5000 రూపాయల నగదు ను అందజేస్తానన్నారు. అదేవిధంగా టైలర్స్ కు వీ డెంటల్ లో ఉచిత కన్సల్టేషన్ అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సిహెచ్ వేణు, కోశాధికారి సిహెచ్ తిరుపతిరావు, సభ్యులు బి ఇషక్, ఆర్కే, నరసింగరావు, మోహన్, అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపదాస్ మున్సి దిష్టిబొమ్మ దహనం

### చిల్కానగర్ చౌరస్తాలో తెలంగాణ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో



**చిలుకా నగర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపదాస్ మున్సి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని బయటకు తీసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మీద పరువు నష్టం దావా వేస్తామని దీపదాస్ మున్సి మాట్లాలను ఖండిస్తూ వారి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. ఉప్పల్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కెరాఫ్ అడ్రస్ అని వారు అధికారంలో ఉన్నప్పుడు దేన్ని వదలకుండా నెల నుంచి అకాశం వరకు అవినీతి చేశారని మా బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ అవినీతి ప్రశ్నసే పరువునష్టం దావా కేసు వేస్తామని బెదిరిఇస్తే మీ బెదిరింపులకు భయపడేదిలేదని కాంగ్రెస్ పార్టీ చేసే అవినీతిని ప్రశ్నిస్తాం ప్రజల ముందు పెడతామని అని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ వెద్యుల వీరారెడ్డి, ఎల్లగోని ప్రకాష్ గౌడ్, పారుపాటి రాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ సంపత్, గొరిగె వేంకటేష్, శ్రీనివాస్ చారి, సుదర్శన్ రెడ్డి, కాసుల రామకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్ షోషల్ మీడియా ఇంచార్జీ నాంపెల్లి అశోక్, రాచకొండ శివ కుమార్, వినయ్ రెడ్డి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసుల అభినందన సభ

- 16లక్షల నిధులతో ఎన్ఐఎన్ కాలనీలో బీటి రోడ్డు
- ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే ఏకైక లక్ష్యం
- కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ ఐ ఎన్ కాలనీ వెంకటేశ్వర దేవాలయాలంలో జరిగిన అభినందన సభలో 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజలకు మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన విద్యుత్, సౌకర్యవంతమైన సిసి రోడ్ల నిర్మాణం చేసి అన్ని రంగాలలో 5వ డివిజన్ అభివృద్ధిలో ముందంజలో ఉన్నది. ఎన్ ఐ ఎన్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీక్లీ మార్కెట్ వరకు సుమారు 16 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉంటూ అన్ని డివిజన్లోకు వెళ్లే ప్రధాన మార్గమైన ఎన్ ఐ ఎన్ కాలనీ మార్కెట్ రోడ్డు లో బీటీ రోడ్డు వేశామని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డివిజన్లోని అన్ని ప్రధాన రహదారులను విస్తరిస్తున్నామని అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తుగా నూతన పైప్ లైన్ నిర్మాణాలు చేశామని, ప్రజాసమస్యలపై దృష్టి సారించి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే 5వ డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. బోడుప్పల్ పాలకవర్గ సహకారం, ప్రజల ఆశీర్వాదంతో ఐదవ డివిజన్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ డివిజన్ కార్పొరేటర్ కిషోర్, ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

### వాసవి లింగారావు



**సిద్దిపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై బీజేపీ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డాడని, సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసవి లింగారావు మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని రాజీవ్ రహదారి, వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద ఆపార్టీ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా మాట్లాడినారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు నాయకులపై అనుచిత వాక్యాలు చేసే ముందు ఎవరైనా నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని అన్నారు. లేకుంటే తీవ్రస్థాయిలో వారికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తల్లిని కించపరిచేలా వాక్యాలు చేసిన బండి సంజయ్ ఆ వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆయన చేసిన వాక్యాలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చిన్న శ్రీను, అంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు అంజయ్య, సీనియర్ నాయకులు గజవెల్లి సుదర్శన్, నూరోద్దీన్, సిద్ధులు, కొమురయ్య, దుద్దెడ గ్రామ అధ్యక్షులు అఖిల్ ,మధు, ప్రతాప్ చందర్, శంభయ్య,కనకరావు,సంజు, సోషల్ మీడియా ప్రభాస్,నర్సింలు,మిల్క్ రాజు,ర్యగాళ్ల రాజు,దేశాయిరెడ్డి,ఇస్మాయిల్, రమేష్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కావొద్దు

### ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ దేశి రెడ్డి వెంకట్ రెడ్డి.




**వలిగొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక, పహిల్వాన్ పురం గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున దేశి రెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వారికి వివరించడం జరిగింది. పరీక్ష సమయంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడి, స్ట్రెస్ కు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. మనం వచ్చింది వచ్చి పోవడానికి కాదు ఏదైనా ఇచ్చి పోవడానికి అని తెలియజేసిన ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంప నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నల్లగొండ ఇంచార్జ్ నూనె సుదర్శన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక ప్రధానోపాధ్యాయులు గంగ దారి బిక్షపతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, వరమ్మ, పహిల్వాన్ పురం ఉపాధ్యాయులు గురు ప్రసాద్, కృష్ణమూర్తి, విమల, అండాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.


## మల్లాపూర్‌లో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**మల్లాపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ డివిజన్ లో అభివృద్ధి పనులను మల్లాపూర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి పలు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. నేహ్రూనగర్ బ్లాక్ నెంబర్ 1,2,&3 లో రూ.1.20 లక్షలతో సీసీ రోడ్ ఏర్పాటుకు, అశోక్ నగర్ లో డ్రైనేజ్ పైపు లైన్ రూ .9.80 లక్షల వ్యయంతో పైప్ లైన్ నిర్మాణం, గోఖుల్ నగర్ లో కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులకు రూ.46.50 లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తానని, అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లను, అధికారులను అదేశించారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుపాటులో ఉండి సమస్యలను పరిస్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు.

## సైన్స్ ఫేర్ లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన.







**వలిగొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో సైన్స్ ఫేర్ లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెరుగుతుందని పాఠశాల డైరెక్టర్, న్యాయవాది డైరెక్టర్ కొండూరు బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కుని సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజు ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాలలో జరుపుతారనీ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పర్యావరణ, అటవీ,గ్లోబల్ వార్మింగ్, చంద్రాయన్ అంతరిక్ష నమూనాలతో పాటు వివిధ సైన్స్ ప్రదర్శనలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించగా ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హె వుచ్ ఎం.థామస్ అబ్రహం, అనూప్, సాంద్రా, మహేష్, జేరిన్, మనూ, డార్లి, కావ్య, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయ ప్రభంజనం.



**వలిగొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో ఇటీవల నిర్వహించిన డిగ్రీ I,III,V సేమ్ పరీక్ష ఫలితాలలో ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగింది. ఎండి ఆసియా బిజడ్సి III సేమ్ (9.88), ఎస్.కె.అమీషా వి. సేమ్ బిజడ్సి (9.6), ఎస్.కె.ఆస్మా బి.కామ్ III సేమ్ (8.96), కె.సాయి తేజ బి.కామ్ I.సేమ్ (8.64), ఎస్.కె.సఫియా బిజడ్సి I సెమ్ (8.56), డి.అఖిల బి.కామ్ వి సెమ్ (8.3), S అఖిల బి.కామ్ వి.సేమ్ (8.3), MD.సమ్రీ న్ ఎంపిసిఎస్ (8.20) జిపిఏ పాయింట్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులు తెలియజేసీ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోలు ప్రధానం చేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు జి.ధనుంజయ, జి.గిరిబాబు, ఇ.శ్రీశైలం, ఆర్ ప్రణయ్ కుమార్, డి.గోపి,దయాకర్ రెడ్డి పి.జయసుధ, వి.ఉషశ్రీ, కె. నరసింహ, పి.నరేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గాయత్రి స్కూల్లో సైన్స్ డే సందర్భంగా సైన్స్ టీచర్లకు సన్మానం.



**వలిగొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని గాయత్రి స్కూల్ లో గాంధీ గ్లోబల్ జ్ఞాని ప్రతిష్టాను వారిచే సన్మానం. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు వారిని తయారు చేస్తున్న ఉపాధ్యాయులని సాంబశివుడిని కళ్యాణి, చైతన్య సంధ్య టీచర్స్ సన్మానించినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూరాలజిస్ట్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ అనురాధ, కొంతం బిక్షపతి, పడమటి మురళీధర్ రెడ్డి, భీమిడి కవిత పాలకూర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి

### కాచం సత్యనారాయణ గుప్తా



**బాలాపూర్, ఫిబ్రవరి 28, (నిఘా న్యూస్):** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన కే శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం వి3 న్యూస్ ఛానల్ అధినేత కాచం సత్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రిపోర్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వం నుండి అందాల్సిన పథకాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్యం అందజేయాలని కోరారు. అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వం అందించే పథకాలలో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవీన్, దివ్వెల వీరు, నెలంటి మదు, శ్రీనివాస్ రెడ్డీ, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## దర్జీలకు ప్రపంచ టైలర్స్ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**మల్లాపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లాపూర్, నాచారంకి సంబంధించిన దర్జీలు అందరు కలిసి మల్లాపూర్ లో ప్రపంచ టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరవగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సాయిజేన్ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టైలర్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బట్టలు లేదా దుస్తులు కుట్టే టైలర్ దర్జీ. వేలాది కుటుంబాలు దర్జీ పనిలో ఉన్నారని, రెడీమేడ్ దుస్తులు అధికం అవడం వల్ల దర్జీలకు సరైన పనులు పొందలేకపోతున్నారన్నారు. మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణఇవ్వడంతో మహిళలకు కావాల్సిన దుస్తులను మహిళలే తమ ఇళ్ళవద్ద కుట్టుకుంటున్నారని అన్నారు. దర్జీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## నగరంలో 'గేమ్‌పాయింట్ బంజారా' క్రీడా కేంద్రం ప్రారంభం



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** నగరంలో మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు, ప్రొఫెషనల్ శిక్షణను అందించే ప్రయత్నంలో భాగంగా నగరంలోని ప్రముఖ స్పోర్ట్స్ సర్వీసెస్ ప్రొవైడర్ గేమ్‌పాయింట్ మెరిడియన్ పాఠశాల భాగస్వామ్యంతో నగరంలో తమ కొత్త క్రీడా కేంద్రాన్ని ప్రారంభించినట్లు గేమ్ పాయింట్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో ఆదిత్య రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'గేమ్‌పాయింట్ బంజారా' పేరిట బంజారాహిల్స్‌లోని మెరిడియన్ పాఠశాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో గేమ్‌పాయింట్‌కు ఇది తొమ్మిదో కేంద్రం కాగా, బంజారాహిల్స్ ప్రాంతంలో మొదటిదని అన్నారు. అన్ని వయస్సుల వారిని వివిధ క్రీడల్లో ప్రోత్సహించడంతో పాటు పిల్లలతో అనేక క్రీడా క్రీడా కార్యకలాపాలల్లో పోటీపడేలా చేయాలనే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. మెడియన్ విద్యార్థులు పాఠశాల పూర్తయిన తర్వాత ఈ క్రీడా కేంద్రంలో క్రీడల్లో పాల్గొని, తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుందని మెరిడియన్ స్కూల్ తేజస్వి బుట్టా పేర్కొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాల లో ఘనంగా సైన్స్ దినోత్సవం



**మేడ్చల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ ఉమా నగర్‌లోని సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీత కాలేజ్ ప్రిన్సిపల్ కే శ్రీనివాసరావు,సెయింట్ ఆన్స్ ప్రిన్సిపల్ లూర్దు రత్న, సుభాషిని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల యొక్క విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ కి సంబంధించి చేసిన వివిధ రకాల ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసి వారిలో ఉన్న నైపుణ్యతను చూసి ఎంతో ప్రశంసించారు. అంతేకాకుండా సైన్స్ గురించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వాటి అవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ లూర్దు రత్న మాట్లాడుతూ ముఖ్య అతిధికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రయోగాలు చేసిన విద్యార్థులను ప్రశంసిస్తూ, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను వారికి సహకరించిన తల్లిదండ్రులను అభినందిస్తూ విద్యార్థులకు బహుమతులను బహుకరించారు.

### అన్నారుగూడెం సాయినాధుని..

## మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు





### మట్టా దయానంద్ విజయకుమార్

### ఆలయ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణ్ రావు

**ఖమ్మం/తల్లాడ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా 16వ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ దయానంద్ విజయకుమార్ ను శాలవాలతో సన్మానించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమతా దంపతులను దయానంద్ విజయకుమార్ శాలువాతో సన్మానించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెళ్ల మమత, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నున్న రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్, జోసెఫ్, తుమ్మలపల్లి సత్యనారాయణ, రాయల వెంకటయ్య, పొన్నం కృష్ణయ్య ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు దుగ్గినేని గోపయ్య, నున్నా సాందీపులు, పూనాటి సత్యనారాయణ, పాపినేని మధుసూదన్ రావు, ఆపతి రామారావు, మల్లిడీ వెంకటేశ్వర్లు, మల్లిడి శేషయ్య, ఆపతి రామారావు, మారెళ్ళ వెంకటేశ్వరరావు, పసుమర్తి పుల్లారావు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల నాగిరెడ్డి వడ్డే రామారావు అనుములు కృష్ణ, బీసీ నాయకులు రాఘవ, రాగం తమ్మి, రమణ మహిళా భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలుకానగర్ లో ఘనంగా టైలర్స్ డే

### అధ్యక్షులు వెన్ను రమేష్ ఆధ్వర్యంలో



**చిలుకానగర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఏళ్ల తరబడి నుండి టైలరింగ్ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న టైలర్ లను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందించాలని ఉప్పల్-మెట్టుగూడ జోన్ -7 మేరు కుల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా చిలుకానగర్ లో చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు వెన్ను రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టైలర్స్ డే వేడుకలను ఘనంగా సన్మానించారు. అనంతరం సీనియర్ టైలర్లను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకులు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. చేతివృత్తులను కాపాడుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తే చేతివృత్తులకు చేతినిండా ఉపాధి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరు కుల సంఘం ప్రతినిధులు కె.వెంకటేష్ ఆర్. యాదగిరి, వి.ఉపేందర్, నందగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ విద్యాలయంలో ఘనంగా నేషనల్ సైన్స్ ఫేర్..

- ఆకట్టుకున్న విద్యార్థుల నూతన సైన్స్ ప్రదర్శనలు..
- విజేతలకు బహుమతులు అందించిన కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్...





**ఖమ్మం/తల్లాడ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తల్లాడ మండల కేంద్రంలోని యూనివర్సల్ విద్యాలయంలో బుధవారం ఆంధ్రజాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి విజ్ఞానాన్ని మెరుగుపరిచేలా నూతన పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నూతన పరికరాలు ఎంతో ఆకట్టుకున్నాయి. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూలు కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్ వారిని అభినందించి బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడ తాయన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోర్డినేటర్ కటికి కృష్ణవేణి, మనీషా, వై మోహన్ రావు, అరుణ,నాగమణి,ఉపాధ్యాయలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పూడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**మేడ్చల్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రాజ బొల్లారం, రావల్ కోల్, మేడ్చల్ బాలికల పాఠశాల, శ్రీరంగవరం, నూతనకల్ గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైన్స్ కు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సైన్స్ ఎంతగానో అభివృద్ధి చెందిందని దానికి అనుగుణంగానే మన శాస్త్రవేత్తలు ఎన్నో ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సేహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సేహగల్ ఫౌండేషన్ చీఫ్ శృచి సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, సైన్స్ ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం



**మనోహరాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా విద్యార్థులు జరుపుకున్నారని ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు సుమారు 125 ఎగ్జిబిట్స్ ను తయారు చేసినారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన హైడ్రాలిక్ బ్రిడ్జ్, డీజే లైటింగ్, హైడ్రాలిక్ లిఫ్ట్, వాల్కనో, నీటిని పరిశుభ్రం చేయడం, హ్యూమన్ బాడీ, పార్ట్స్, క్రేన్, వాక్యూమ్ క్లీనర్, జనతా ఫ్రిడ్జ్, ఆర్టిఫిషియల్ రెయిన్బో, సివి రామన్ ఫోటోలు నేలపై చిత్రీకరించారు. మరియు వర్షపు నీటి సంరక్షణ, యాసిడ్ రైన్ వాటర్, డ్రిఫ్ట్ ఇరిగేషన్, చంద్రయాన్, అర్బెర్యం, ఆవర్తన పట్టిక, బాటల్ రాకెట్, వక్తృత్వ పోటీలు, ఉపన్యాసం పోటీలు, కూరగాయలతో నరాల సిస్టం, నరాలు కనిపెట్టే మిషన్, ఆటోమేటిక్ ఫ్యాన్ లైట్, ప్రొజెక్టర్ పెన్సిల్ తో వాటర్ వేడి చేయడం, మెటల్ డిటెక్టర్ మొదలగునవి తయారు చేసినారు. సాంస్కృతి కార్యక్రమం, చెట్లు, మూఢనమ్మకాలు, మొదలగునవి విద్యార్థిని విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నాయి. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు బహుమతులను ప్రధానం చేశామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, పలువురు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో రూ.60లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

### పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని వెంకటేశ్వర కాలనీ లో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ఉప్పల్ పోచమ్మ దేవాలయం మార్గం లోని సీసీ రోడ్డు అద్వాన్నంగా మారింది. సీసీ రోడ్డు నిర్మాణం కోసం కార్పొరేటర్ రజితారమేశ్వర్‌రెడ్డి జీహెచ్ఎంసీ నుంచి రూ.60 లక్షల నిధులను మంజూరు చేయించారు. బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కాలనీ వాసులతో కలిసి సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డి.ఈ.నిఖిల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ గౌడ్, పండు, జగన్, శ్రీధర్, విజయ్ భాస్కర్, కుమార్ స్వామి, సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, రాఘవేందర్, సోమయ్య, చందు, మధుసూదన్ రెడ్డి, పీరయ్య, రాజు, పద్మ, జ్యోతి, లావణ్య, మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**రామంతపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను ముఖ్య అతిథులుగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థులు తమ నైపుణ్యంతో చేసిన పరికరాలను, ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ లో తమ నైపుణ్యంతో చేసిన పిల్లలందరినీ అభినందించారు. పిల్లలందరూ బాగా చదువుకొని దేశ భావిభారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లత టీచర్స్ పాల్గొన్నారు.

## లార్డ్స్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్



**బాలాపూర్, ఫిబ్రవరి 28, (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం జిల్లెల్ గూడ లార్డ్స్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ ఫెయిర్‌లో విద్యార్థులు తమ తమ నైపుణ్యాన్ని చాటుతూ చూపరులను ఆకట్టుకున్నారు. వ్యర్థాలతో రకరకాల ప్రాజెక్టులు ప్రదర్శించారు. మెరుగైన సమాజం కొరకు ఎన్నో రకాల ప్రదర్శనలను ఉంచారు. ఈ సందర్భంగా లార్డ్స్ స్కూల్ ఛైర్మెన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ పాఠశాల స్థాయినుండే సైన్స్ ప్రయోగాలపైన విద్యార్థులకు అవగాహన, ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డా.మల్లు రవిని నాగర్ కర్నూల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలి

### జిల్లా ఎస్సి సెల్ నాయకులు గంధం రాజశేఖర్



**పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జాతు లకు రాజకీయం గా అండగా ఉండే డా.మల్లురవినే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి గా ప్రకటించాలని జిల్లా ఎస్సి సెల్ నాయకులు గంధం రాజశేఖర్ అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శిరోధార్యంగా, సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో, కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కోరుకొనే వ్యక్తి, కాంగ్రెస్ పార్టీతోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జాతులకు రాజకీయంగా అండగా ఉండే డా.మల్లురవినే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లు గెలిపించే విదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కోరికను నెరవేర్చడంతో పాటు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా తల్లి సోనియమ్మ రుణాన్ని తీర్చుకునే బాధ్యత మాపైన ఉంది అని సగర్వంగా తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం







## నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరం...

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర (సైన్స్ డే) దినోత్సవాన్ని పెబ్బేరు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్, లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్, బునియాదిపురం, రంగాపురం ప్రభుత్వ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తనదైన శైలిలో నూతన ఆవిష్కరణలతో ఔరా అనిపించారు. ఇట్టి కార్యక్రమానికి పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన సౌర వ్యవస్థ, ఋతువులు,విద్యుత్ సరఫరా,నీటి వనరులు,కిరణ జన్య సంయోగ క్రియ,శ్వాస వ్యవస్థ ప్రాముఖ్యత,మొక్కల అంకురు ఉత్పత్తి,మానవ విసర్జక వ్యవస్థ, సమగ్ర వ్యవసాయ వ్యవస్థ, మురికి నీటి శుద్ధి కేంద్రం తదితర నమూనాలను తయారు చేసిన విద్యార్థులు వాటి గూర్చి సమగ్రంగా వివరించారు. విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు మూడు భాషల్లో ఉపన్యాసాన్ని ఇచ్చారు.విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర పరికరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను, నమూనాలను పరిశీలించిన పాఠశాల యజమాన్యం విద్యార్థులను అభినందించింది.ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరమని, విజ్ఞాన శాస్త్రం లేని వ్యవస్థ లేదని అన్నారు.1986 లో నేషన్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరపాలని అప్పటి భారత ప్రభుత్వాన్ని కోరిందని గుర్తు చేశారు.అప్పటి ప్రభుత్వం అంగీకరించి 1987 నుంచి ప్రతి సంవత్సరం 28న విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విజ్ఞాన శాస్త్ర శాస్త్రవేత్త సివి రామన్%ా% రామన్ ఎఫెక్ట్ కనుగొన్న పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును జ్ఞాపకార్థంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ...మిగతా దేశాలతో మన దేశాన్ని సమానంగా నిలపడంలో ప్రపంచ స్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో ఇంకా ఎన్నో సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువ కట్టలేనిదని అన్నారు. జాతీయస్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం విజ్ఞాన శాస్త్ర దినోత్సవ లక్షమని తెలిపారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,రంగారెడ్డి, సరోజిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.భరత్ కుమార్ రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ వార్షికత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

### కార్పోరేటర్ కక్కినేని చైతన్య హరీష్



**హబ్సిగూడ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో ఈ రోజు సాయంత్రం జరిగిన వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుగుణంగా విద్యను అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి రఫిక్, రామంతపూర్ డిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ముస్తాక్ తదితరులు పాల్గోన్నారు.

## కొడంగల్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి కెబిఎస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అంబులెన్స్ అందజేశారు

### డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్



**వికారాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** కొడంగల్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి కెబిఎస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అంబులెన్స్ ను అందించారని, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ప్రదీప్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర ప్రియా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు అంబులెన్స్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ అందజేసిన కెబిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రికి తమకు తోచిన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి మోదీ గ్యారంటీ

### ఐదు లక్షల ఉచిత ఆయుస్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు పంపిణీ చేసిన బీజేపి కన్వీనర్ కేఎన్ఆర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** గాజువాక 67వ వార్డు పాత గాజువాక వద్ద 200 మంది ముఠా కలాసీలకు ప్రధాని నరేంద్ర మోడీ గ్యారెంటీ ఐదు లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య సదుపాయం గల ఆయుష్మాన్ భారత్ కార్డులు అందరికీ అందజేయడం జరిగింది, ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కరణం చరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రధాని మోదీ బరోస కల్పిస్తున్నారని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాట శ్రీను, గూటూరు శంకర్రావు మేస్త్రీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## ప్రయోగాలతో నే సృజనాత్మకత

### ప్రధానోపాధ్యాయులు ఇందు ప్రియ



**తాండూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** విద్యార్థులు ప్రయోగాలు చేయడంతోనే వారిలో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీయవచ్చు అని ప్రధానోపాధ్యాయులు ఇందు ప్రియ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ డే దినోత్సవం పురస్కరించుకుని తాండూరు పట్టణ పరిధిలోని పాత తాండూరు లోని ఉర్దూ మాధ్యమం ఉన్నత ప్రభుత్వ నెంబర్ 2 పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇందు ప్రియ ఆధ్వర్యంలో విద్యార్థులు నమూనా ప్రయోగాలు సిద్ధం చేశారు. సిద్ధం చేసిన ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇందు ప్రియ మాట్లాడుతూ 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న 30 మంది విద్యార్థులు జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకుని నమూనా ప్రయోగాలు సిద్ధం చేసి ప్రదర్శనకు ఉంచి, ప్రయోగాల ఆవశ్యకతను వివరంగా వివరించారని తెలిపారు. నమూనా ప్రయోగాలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రిజ్వాన హుస్సేన్, సైమినా, షబానా బేగం, సాధియా అహ్మది, బీబీ ఆయేషా, రెహానా బేగం, సీమ సుల్తానా, ఆస్మా సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా లో రూ.5.70 కోట్ల రైతు భరోసా సాయం




- వైఎస్సార్ సున్నావడ్డీ కింద రూ.32.51 లక్షలు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- జిల్లా నుంచి కార్యక్రమంలో భాగస్వామ్యమైన కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ పథకంలో భాగంగా జిల్లా నుంచి 28,461 మంది రైతుల ఆర్థిక ప్రయోజనం పొందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐదో ఏట మూడో విడతకు చెందిన నిధుల విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాకు చెందిన రైతుల ఖాతాల్లో రూ.5.70 కోట్ల నిధులను జమ చేశారు. అలాగే వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల కింద రూ.32.51 లక్షలను సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేశారు.జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగింది. జిల్లాకు చెందిన రైతులు, ఇతర అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం రైతు భరోసా, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలకు సంబంధించిన నమూన చెక్కులను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా జిల్లాకు చెందిన రైతులకు అందజేశారు. జిల్లా నుంచి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు, వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, ఉద్యాన శాఖ అధికారి మన్మధరావు, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపిస్తున్న కమిషనర్ నాగిరెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ వివిధ వార్డులలో వెలసిన అక్రమ నిర్మాణాలపై కమిషనర్ బి నాగిరెడ్డి కొరడా జులిపిస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా మున్సిపాలిటీలో వెలసిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించి అనుమతులు లేని వాటిని దగ్గరుండి కూల్చివేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కమిషనర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ అనుమతులు పొంది నిర్మాణాలు చేసుకోవాలని, అధికారులకు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## విశేషంగా ఆకట్టుకున్న చంద్రయాన్, హైడ్రాలిక్ బ్రిడ్జి నమూనాలు

### నాగార్జున ఒలింపియాడ్ లో సైన్స్ ఫెయిర్



**బాలాపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మీర్పేట్ లోని నాగార్జున ఐఐటీ, ఒలింపియాడ్ స్కూల్ లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్నారులు ప్రదర్శించిన చంద్రయాన్, హైడ్రాలిక్ బ్రిడ్జ్ నమూనాలు, జలవనరుల సద్వినియోగం, మానవ అవయవాలు పనితీరు నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్ర్యమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విన్నూత్నంగా ఆలోచించడానికి ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడుతాయి అని అన్నారు. తమ పాఠశాలలలో విజ్ఞానంతో పాటు అన్ని విషయాలపై అవగాహన పెంపొందించడానికి సైన్స్ ల్యాబ్స్, ఆడియో విజువల్ క్లాస్ రూమ్స్, మిని థియేటర్లను ఏర్పాటుచేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి మహేష్, ఇంచార్జీలు దుర్గా, సంధ్య, ప్రశాంతి, రాధిక, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్





### సైన్స్ డే రోజు విద్యార్థులతో నవ్వులు పూయించిన కేటీఆర్

**గంభీరావుపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలంలోని గజ సింగవరం గ్రామం లో ఏఎంసి మాజీ చైర్ పర్సన్ సుతారి సంపూర్ణ–బాలరాజు కూతురు గాయత్రి –మహేష్ ల వివాహం కాగా వధూవరులను కేటీఆర్ ఆశీర్వదించారు. అలాగే జగదాంబ తండాలో ఎంపిటీసీ సభ్యురాలు మూడవత్ కవిత–అంబర్ నాయక్ గృహప్రవేశ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మల్లుపల్లి మాజీ సర్పంచ్ గడ్డి ఎల్లవ్వ భర్త ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. జగదాంబ తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సివి రామన్ చిత్రపటానికి కేటీఆర్ పూలమాల వేశారు. పాఠశాల విద్యార్థులు రూపొందించిన పలు ఎగ్జిబిట్లను కేటీఆర్ పరిశీలించి వారిని అభినందించారు. సైన్స్ డే రోజు విద్యార్థులతో కేటీఆర్ నవ్వులు పూయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగా కరుణ, జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి, కమ్మరి రాజారాం, సింగారపు నాగరాజు గౌడ్, గంధ్యడపు రాజు ఎగదండీ స్వామి ధ్యానబోయిన రాజేందర్ బాల్యానాయక్ఎడబోయిన రాజు, అల్లే సత్యం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికంలో నిత్యం సంకల్పంతో ఉండాలి.



### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

**పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న భజన కార్యక్రమం.. 254 వ వారం ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పూర్తిచేసుకుని పాలమూరు పట్టణ కేంద్రంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఇంటింటా భజన–మనింట్లో భజన 50వ వారం శుభసందర్భంగా 12గంటలపాటు అఖండ భజన కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరై భజన బృందాలను అభినందించారు. భజన బృందాలతో పాటు పాల్గొన్ని అయ్యప్ప స్వామికి మంగళహారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికంలో నిత్యం సంకల్పంతో ఉండాలని అన్నారు. సభ్యులు మాట్లాడుతూ..పట్టణ కేంద్రంలో పురుడు పోసుకున్న ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం ఓ మారుమూల ప్రాంతమైన పెబ్బేరు నుంచి... జిల్లాలలో, రాష్ట్రాలలో, ఈ భజన కార్యక్రమాలు ప్రతి బుధవారం ఏర్పాటు చేయడం, ఓ దివ్య జ్యోతిగా వెలువందడం చాలా ఆనందంగా ఉందని, ఈ అవకాశాన్ని మా చేతిలో పెట్టి ముందుకు సాగిస్తున్న మా ఆలయ పెద్దలు వడ్డే.ఈశ్వర్, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే, వనపర్తి జిల్లా అధ్యక్షులు ముత్తు గురుస్వామి, జిల్లా ప్రచార కార్యదర్శి నరేంద్ర శెట్టి గురుస్వాములకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దమ్మైగూడ మున్సిపల్ లో అదనపు గదలను ప్రారంభించిన చైర్పర్సన్



**కీసర, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్యాలయం కోసం అదనముగా నిర్మించిన భవనమును బుధవారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజమల్లయ్య,డిఈఈ బి.చిరంజీవులు మేనేజర్ ఎ.వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగాయిపల్లి సుజాత, కొత్త హేమలత,కొత్త సురేఖ,వరగంటి వెంకటేష్,మాదిరెడ్డి పావని రెడ్డి ,సంపంన్ బోల్ స్వప్న,గోగుల సరిత, ముప్ప శ్రీలత, గురువెల్లివెంకటరమణ, పాండాల అనురాధ, వసుపతి రమేష్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, రామారం శ్రీహరి గౌడ్, కో–ఆప్షన్ సభ్యులు వడియాల రజిని,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు,వార్డు ఆఫీసర్ సాయిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడితే శిక్ష తప్పదు

### ప్రభుత్వం నిబంధనలు పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటా..

### నాగారం మున్సిపల్ కమిషనర్



**కీసర, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులోని రాంపల్లి నివాస ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ జోన్ గా మార్చిన అధికారులు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని గతంలో కథనాలతో వస్తున్న వార్తలకు నాగారం మున్సిపల్ కమిషనర్ ఒకటి,రెండు నోటీసులు జారీచేసి తదనంతరం తన విధి నిర్వహణలో భాగంగా అక్రమ షెడ్ల నిర్మాణాలపై తక్షణమే స్పందించి అక్రమ షెడ్లను నేలమట్టం చేయడం జరిగింది. నాగారం మున్సిపాలిటీలో యదేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతుందని గత కొంతకాలంగా నిఘా న్యూస్ దిన పత్రికలో ధారావాహికంగా వేస్తున్న కథనాలకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే పూర్వాపరాలు గమనించి అక్రమ షెడ్ నిర్మాణాన్ని నేలమట్టం చేసి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడారు. ఎప్పటికప్పుడు అక్రమ షెడ్ల నిర్మాణంపై డేగ కన్నుతో వెలుస్తున్న కథనానికి భారీ స్పందన లభించినందుకు ప్రజలు నిఘా న్యూస్ దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇష్టానుసారంగా అక్రమ షెడ్లు నిర్మాణాలుఅన్న కథనానికి స్పందించిన కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు స్థానిక ప్రజలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సత్య సాయి విద్యానికేతన్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన విద్యాసంస్థల అధినేత గడ్డం సాయికిరణ్





**రామంతపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ వెంకటరెడ్డి నగర్ లో గల సత్య సాయి విద్యనికేతన్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను సత్య సాయి విద్యా సంస్థల అధినేత గడ్డం సాయి కిరణ్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28, 2024న భారతదేశం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటుం దని, ఇది 1928లో సర్ సివి రామన్ చేత రామన్ ప్రభావం యొక్క కీలక ఆవిష్కరణను గౌరవించే వార్షిక వేడుక అని గడ్డం సాయి కిరణ్ పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ మోడల్స్ ని వీక్షించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిన ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ గడ్డం వెంకట్ సాయి,ఇన్చార్జిలు ధనలక్ష్మి, నాగరాజు, సుదర్శన్ రెడ్డి ,వెంకటేష్ గుప్తా, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**కీసర, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** నాగారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో విద్యార్థులు సైన్స్‌ఫేర్‌లో ప్రయోగాల ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి పాల్గొని సైన్స్‌ఫేర్‌లో ప్రయోగాల చూసి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. బుధవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతరత్న సర్ సి.వి.రామన్ కాంతి కిరణాల పై పరిశోధన చేసి సైన్స్ లో భారత దేశానికి మొదటి నోబెల్ బహుమతిని సాధించిన “రామన్ ఎఫెక్ట్” కనుగొన్న రోజు ‘ఫిబ్రవరి –28 “ని పురస్కరించు కొని జెడ్ పి హెచ్ ఎస్ నాగారంలో విద్యార్థులు 35కి పైగా ఎగ్జిబిట్స్ చేయడం జరిగింది. వాటిలో సైన్స్ కు సంబంధించిన, అంతరిక్ష పరిశోధనలకు, ఆరోగ్య, పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక స్పృహ కలిగిన అనేక అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హజరై,సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ మోకు రేణుకా జగన్మోహన్ రెడ్డి, పాఠశాల గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు టి.తిరుపతి రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు ప్రమీల, వనజారాంరెడ్డి, ముంతాజ్, అరవిందకుమార్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు టిడిపి కార్యాలయం ప్రారంభం



**జీలుగుమిల్లి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** జీలుగుమిల్లి మండల కేంద్రంలో స్థానిక గన్నమని బాలరాజు కాంప్లెక్స్ అవరణలో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు నూతన విగ్రహాన్ని అవిష్కరించనున్నట్లు టిడిపి మండల పార్టీ అద్యక్షులు సుంకవల్లి సాయి తెలిపారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 7మండల కార్యకర్తలకు పిలుపునిచ్చామని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు సుంకవల్లి సాయి తెలిపారు.

# 29 నుంచి రఘు కాలేజీలో వైర్‌లెస్, యాంటినా, మైక్రోవేవ్‌లపై అంతర్జాతీయ సదస్సు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రఘు విద్యసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి మార్చి 3వ తేదీ వరకు 3వ వైర్‌లెస్, యాంటినా మైక్రోవేవ్ సింపోజియం(వామ్స్ 2024) నిర్వహిస్తున్నట్లు సదస్సు జనరల్ చైర్ డాక్టర్ పి.ఎస్.అర్.చౌదరి తెలిపారు. విశాఖలోని లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు. 29న సదస్సును జెఎన్‌టియూ విజయనగరం ఉపకులపతి ఆచార్య కె.వెంకట సుబ్బయ్య ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. ఐఈఈఈ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఉపయుక్తంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహణ జరుగుతుందని వివరించారు. వర్తమాన పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలపై నిపుణులు ప్రసంగాలు ఉంటాయన్నారు. నూతన జ్ఞానాన్ని బదలాయింపు చేసుకోవడానికి, పరస్పరం పంచుకోవడానికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. సదస్సులో భాగంగా టెక్నికల్ సెషన్స్, కీలకోపన్యాసాలు, వర్క్‌షాప్‌లు, ప్రత్యేక సెషన్స్, స్టూడెంట్ పేపర్స్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్లీనరీ సెషన్స్‌ని నిర్వహిస్తున్నామన్నారు. సదస్సులో భాగంగా ఐఈఈఈ యంగ్ ప్రొఫెషనల్స్, విమెన్ ఇన్ ఇంజనీరిగ్, ఐఈఈఈ స్టూడెంట్ యాక్టివిటీ వంటివి నిర్వహిస్తామన్నారు. అనంతరం రావ్ ఎస్ కన్సల్టెంట్స్ (అమెరికా) నిర్వాహకులు డాక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ సదస్సులో 200 పరిశోధన పత్రాలను 300 మంది ప్రతినిధులు సమర్పిస్తారన్నారు. 43 అవార్డులను సైతం అందిస్తామన్నారు. విద్యార్థులను స్ఫూర్తిని అందించే విధంగా సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో మూడు వందల మందికిపైగా శాస్త్ర, సాంకేతిక నిపుణులు యువతను పరిశోధర రంగం దిశగా అడుగులు వేసే విధంగా ప్రేరణ కలిగిస్తారన్నారు. నాసా జెట్ ప్రొపల్షన్ లాబరేటరీ (అమెరికా) నిపుణుడు డాక్టర్ నాసిర్ చాహత్ మాట్లాడుతూ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ సదస్సు జరుగుతుందన్నారు. టెక్రాలజీ రంగంలో వారిని ముందుంచే దిశగా నిపుణులు స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఉంటాయన్నారు. డాక్టర్ పావులో ఫోకార్డి మాట్లాడుతూ అంతరిక్ష రంగాలలో యువత తమ కెరియన్‌ని నిలుపుకునే విధంగా సదస్సు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ గౌరంగి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలలో నాణ్యతా ప్రమాణాల పరిశీలన



### ఇమ్యూనైజేషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు

**తాండూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య మందిరాలలో డాక్టర్లు, సంబంధిత వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలలో నాణ్యత ప్రమాణాలను జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల బృందం పరిశీలించిందని ఇమ్యూనైజేషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దేముల్ మండల పరిధిలోని కందేనల్లి గ్రామంలోని ఆరోగ్య మందిరాన్ని జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల బృందం పర్యటించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అనుసరించి సమీక్షించారని తెలిపారు. 14 జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అనుసరించి, తదితర ఆరోగ్య సేవలను నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని పరిశీలనలో తేలిందని జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఈ నివేదికను సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పిస్తారని, వారు తెలిపారని అన్నారు. అనంతరం ఇమ్యునైజేషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ చండీశ్వరి, జిల్లా జాతీయ నాణ్యత ప్రమాణాల మేనేజర్ అనురాధ, పి హెచ్ ఎన్ అరుణ కుమారి, క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి పుష్పలత, ఎమ్ ఎల్ హెచ్ పి ప్రమోద్, తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.23 కోట్ల 35 లక్షల బడ్జెట్ తో దమ్మాయిగూడ మున్సిపల్ ఆమోదం

### దమ్మైగూడ మున్సిపల్ అభివృద్ధి కోసం భారీ బడ్జెట్

### చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్



**కీసర, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన 2024–2025 సంవత్సరానికి బడ్జెట్ సమావేశంలో భాగంగా రూ.23 కోట్ల 35 లక్షల 2 వేలతో బడ్జెట్ను ఆమోదించడం జరిగింది. సంవత్సర ఆదాయం రూ.2335.02/–లు ప్రారంభ నిల్వ రూ.52.77, వ్యయం రూ.2276.71, పన్నుల ద్వారా రూ.8 కోట్ల 20 లక్షలు ఇంటి నిర్మాణ అనుమతులు, వ్యాపార సంస్థల లైసెన్స్ ఫీజులు తదితర ద్వారా రూ.13 కోట్ల 72 లక్షల 25 వేలు, పట్టణ ప్రగతి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.90లక్షలు, ప్రారంభ నిలువ రూపాయలు రూ.52 లక్షల 77 వేలు కలిపి మొత్తం రూ.23 కోట్ల 35 లక్షల 2 వేలు. 2024–25 సంవత్సరమునకు ఆదాయం రానున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. అదేవిధంగా హరితహారం బడ్జెట్ కొరకు రూ.2 కోట్ల 25 లక్షల 6వేలు, వేతనాలు రూ.4 కోట్ల 85 లక్షలు, అభివృద్ధి పనులకు రూ.2కోట్ల 80 లక్షలు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు రూ.6కోట్ల 9 లక్షల 65 వేలు, పరిపాలన ఇంజనీరింగ్ నిర్వహణకు రూ.4కోట్ల 23 లక్షలు, పట్టణ ప్రగతి పనులు చేపట్టేందుకు రూ.2కోట్ల 54 లక్షలు,మొత్తం రూ.22కోట్ల 76 లక్షల 71వేలు, కేటాయిస్తూ వార్షిక అంచనా వ్యయం బడ్జెట్ రూపొందించినట్లు వివరించారు. 2024–2025 అంచనా బడ్జెట్ సమావేశములో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజమల్లయ్య, డిఈఈ చిరంజీవులు,మేనేజర్ ఎ.వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగాయిపల్లి సుజాత, కొత్త హేమలత,కొత్త సురేఖ,వరగంటి వెంకటేష్ ,మాదిరెడ్డి పావని రెడ్డి, సంపంన్ బోల్ స్వప్న,గోగుల సరిత ,ముప్ప శ్రీలత, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, రామారం శ్రీహరి గౌడ్, కో–ఆప్షన్ సభ్యులు వడియాల రజిని, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్ సాయిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పలు పాఠశాలలలో..

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..



గంభీరావుపేట ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్): మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర (సైన్స్ డే) దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తనదైన శైలిలో నూతన ఆవిష్కరణలతో ఔరా అనిపించారు.పలు పాఠశాలలలో విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన సౌర వ్యవస్థ, ఋతువులు, విద్యుత్ సరఫరా, నీటి వనరులు, కిరణ జన్య సంయోగ క్రియ, శ్వాస వ్యవస్థ ప్రాముఖ్యత, మొక్కల అంకురు ఉత్పత్తి, మానవ విసర్జక వ్యవస్థ, సమగ్ర వ్యవసాయ వ్యవస్థ, మురికి నీటి శుద్ధి కేంద్రం తదితర నమూనాలను తయారు చేసిన విద్యార్థులు వాటి గూర్చి సమగ్రంగా వివరించారు.మండలం లోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర పరికరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను, నమూనాలను పరిశీలించిన పాఠశాల యజమాన్యం విద్యార్థులను అభినందించింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరమని, విజ్ఞాన శాస్త్రం లేని వ్యవస్థ లేదని అన్నారు.1986 లో నేషన్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం గా జరపాలని అప్పటి భారత ప్రభుత్వాన్ని కోరిందని గుర్తు చేశారు.అప్పటి ప్రభుత్వం అంగీకరించి 1987 నుంచి ప్రతి సంవత్సరం 28న విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విజ్ఞాన శాస్త్ర శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును జ్ఞాపకార్థంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. మిగతా దేశాలతో మన దేశాన్ని సమానంగా నిలపడంలో ప్రపంచ స్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో ఇంకా ఎన్నో సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువ కట్టలేనిదని అన్నారు. జాతీయస్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం విజ్ఞాన శాస్త్ర దినోత్సవ లక్షమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, నరసింహ రాజు సంగీత హరీష్ రిజ్వాన్ ఆయా పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ కు ఎంపీ టికెట్ కేటాయించండి



**డోర్నకల్, ఫిబ్రవరి 27 (నిఘా న్యూస్):** ప్రజా నాయకుడు వైద్య సేవలో ఎంతో సేవ చేసి గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ కు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని ఎల్ హెచ్ పి ఎస్, ఎక్స్ మత్రో కోరారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ లకావత్ లక్ష్మీనారాయణ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని ఎల్ హెచ్ పి ఎస్, (ఎక్ మత్రో), మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎల్ హెచ్ పి,ఎక్ మత్రో, పార్లమెంటు ఇంచార్జ్ తేజావత్ రవీందర్, మాట్లాడుతూ లకావత్ లక్ష్మీనారాయణ చదువుకున్న వ్యక్తి డాక్టర్ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకులని కాంగ్రెస్ పార్టీ కోసం అనేక సేవలు చేశారని గిరిజన సమస్యలు బయ్యారం ఉక్కు పరిశ్రమలపై పార్లమెంట్ కొలవెప్పి మనకి రావాల్సిన నిధులు కోసం పోరాటం చేస్తాడని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహబూబాద్ పార్లమెంట్ టికెట్ లకావత్ లక్ష్మీనారాయణకు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురవి మండలం అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ దారవత్ బాలు, రాములు, రామదాసు, బాసు, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ బోర్ ను ప్రారంభించిన కిషన్ రెడ్డి



**అంబర్ పేట్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని ప్రేమ్ నగర్ బస్తీలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పవర్ బోర్ ను కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బస్తీలో పర్యటించి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని బస్తీలు,కాలనీలో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పవర్ బోర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజెపి నాయకులు ఆనంద్ గౌడ్,బిక్షపతి, యశ్వంత్ గంగపుత్ర, మాణిక్ ముదిరాజ్, మన్నారం రాజు తిరుపతి గుప్తా, శ్రీకాంత్, రామ్ చందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మీనారాయణ



**డోర్నకల్, ఫిబ్రవరి 28 (నిఘ న్యూస్):** అన్ని బంధాల కన్నా వివాహ బంధం గొప్పదని నూతన వధు వరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ బుధవారం మండలంలోని బొడ్రాయి తండా గ్రామానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తేజావత్ దేవా బిసంపూర్ణ దంపతుల ప్రథమ పుత్రిక లహరిక వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న డా' లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఈ సందర్భంగా లహరిక, తరుణ్ నూతన జంటలకు బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాని బావుకరించారు. వివాహ వేడుకల్లో వారి వెంట ఎల్ హెచ్ పి ఎస్ ఎక్ మత్రో వ్యవస్థాప రాష్ట్ర అధ్యక్షులు మంగిలాల్ నాయక్, మహబూబాబాద్ ఇంచార్జి రవీందర్ నాయక్, భీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ,,సీనియర్ నాయకులు బాసు రాందాస్ నరసింహ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.




హిమాయత్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ 35 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా యాదవ్, ఎమ్మార్వో సంధ్యారాణి పాల్గొన్నారు.
*-కాచిగూడ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):*

## కానిస్టేబుల్ ను సన్మానించిన జిల్లా ఎస్పీ



**దమ్మపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** దమ్మపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా బందోబస్త్ నిమిత్తం వెళ్లిన కానిస్టేబుల్ నాగముత్యం అక్కడ ఆకస్మాత్తుగా గుండె పోటుతో పడిపోయిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడిన సంగతి విధితమే. సమయస్పూర్తితో వ్యవహరించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నాగ ముత్యంను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవలు అందించడంలో ముందుండే పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ వైద్య పరంగా కూడా కొన్ని ప్రాధమిక విషయాలను తెలుసుకుని ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు అధికారులు,సిబ్బంది సిపిఆర్ విధానాన్ని తెలుసుకుని ఉండాలని, ఇందులో భాగంగా సిపిఆర్ గురించి జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బందికి శిక్షణను అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తోటి వారి ప్రాణాలను కాపాడటంలో పోలీసులే కాకుండా సామాన్య ప్రజలు కూడా సమయస్పూర్తితో వ్యవహరిస్తూ భాధ్యతగా మెలగాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ ప్రధమ చికిత్సకు సంభందించి కొన్ని విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఈ సందర్బంగా విజ్ఞప్తి చేశారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



**దమ్మపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలు ప్రదర్శించారు, వీటితో పాటు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చిత్రలేఖన పోటీలు క్విజ్ తదితర అంశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది, ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు, మిగతా ఉపాధ్యాయులు కలిసి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి

- సంక్షేమం అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక
- ఎమ్మెల్యే జాటోత్ రామ చంద్రు నాయక్



**డోర్నకల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సాధ్యమని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ , మండల కాంగ్రెస్ నాయకులు తాల్లూరి గంగాధర్ నాయకత్వంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ తాసిల్దార్ బంజర గ్రామ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు , బుధవారం మండలంలోని తాసిల్దార్ బంజర గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మరిపెడ లో సేవాలాల్ జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాతోట్ రామచంద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీలోకి వేల్పుల భూషయ్య, పడిగ పాటి సురేందర్ రెడ్డి , బసవ నాగేష్, జక్కుల రవి, బండారు రాముడు, పగిడపాటి వెంకట రామ్ రెడ్డి, సామల్ల మోహన్ రెడ్డి, గుండు వెంకన్న, వేల్పుల వెంకన్న, పంచాక్షరి పుల్లయ్య చారి, చెవిటి రవి, మడుగుల రామ్మూర్తి, కోడూరు వెంకటరెడ్డి, రాందేని రామచంద్రయ్య, చల్ల రామకృష్ణ,, దారేపెల్లి రామయ్య,, వలదాసు సోమమ్మ, దోరే పెల్లి రవి, నాగండ్ల శ్రీను లను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి చేర్చుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నాలుగు పథకాలను అమలు చేశామని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు అండగా ఉంటూ సేవా సంకల్పంతో కృషి చేస్తానని రామచంద్రనాయక్ అన్నారు. చేరికల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తాల్లూరి గంగాధర్, డోర్నకల్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు నల్లబెల్లి గోపయ్య, తాసిల్దార్ బంజర గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఐలయ్య, గుద్దేటి మల్లయ్య, పాల్గొన్నారు. సంక్షేమం అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక..

# పార్లమెంట్ టికెట్ అవకాశం ఇవ్వండి



**డోర్నకల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** బడుగు బలహీన గిరిజనులకు హరిజన వర్గాలకు అండగా నిలుస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆశయాల కోసం సేవా భావంతో పనిచేస్తున్న ప్రజా సంక్షేమ లక్ష్యంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచానని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు బుధవారం మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని, మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నాలుగు సంక్షేమ పథకాలను తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు అందిస్తున్నాడని, గత ప్రభుత్వాల కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతిగా అభివృద్ధి చేస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎస్టి రిజర్వుడు పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశానని ఉపాధ్యాయ వృత్తిలో సేవా సంకల్పంతో పనిచేసిన వ్యక్తిని పార్లమెంటులో స్వరం వినిపించి మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు అభివృద్ధి అందిస్తానని రాష్ట్ర విభజనలో బయ్యారం ఫ్యాక్టరీ నిర్మాణ హామీ నెరవేర్చేందుకు పార్లమెంట్లో పోరాడుతానని పార్లమెంటు టికెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి పోగులేంటి శ్రీనివాస్ రెడ్డిని కోరుతూ, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ కు ఎమ్మెల్సీ ఇచ్చి గిరిజన శాఖ మంత్రిని చేయాలని కోరుతూ, మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు.

# బిసి-డి నుంచి ఏ లోకి మార్చాలి



## ఎమ్మెల్యే జారేకు మేర సంఘం విజ్ఞప్తి

**దమ్మపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు దమ్మపేట మేర దర్జీ సంక్షేమ సంఘం బి సి డి నుండి ఏలోకి మార్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. టైలర్స్ డే సందర్భంగా బుధవారం దమ్మపేట విశ్రాంత ఉద్యోగుల భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దర్జీ సంఘం అధ్యక్షుడు మేడిది గవరయ్య, మేర దర్జీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు ఎమ్మెల్యే జారే ఆదరణకు తెలంగాణలో పది లక్షల పైగా ఉన్న మేర కులస్తులను బిసి-డి నుండి ఏకి మార్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అలాగే వడ్డీ లేని రుణాలను ,కుట్టుమిషన్లను సబ్సిడీ ద్వారా అందించాలని విజ్ఞప్తి చేశారు. కుల వృత్తిపై చాలా కుటుంబాలు ఆధారపడి బ్రతుకుతున్నాయని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రతి సంవత్సరం కుట్టు మిషన్లు అందిస్తానని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. టైలర్స్ డే సందర్భంగా సీనియర్ టైలర్స్ గౌరయ్య, వెంకన్న ,కోటేశ్వరావు లను ఎమ్మెల్యే జారే సత్కరించారు. అనంతరం మేర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాళ్ల రవి, జిల్లా ఉపాధ్యక్షులు రావెళ్ల అజయ్ కుమార్, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దార మల్లికార్జునరావు, మండల కాంగ్రెస్ నాయకులు కె.వి. సత్యనారాయణ, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, చామర్తి గోపి శాస్త్రి, అశ్వరావుపేట మేర సంఘ అధ్యక్షులు జగన్, కార్యదర్శి గట్ల సతీష్, ట్రెజరర్ వి.సాయి, నిమ్మల వెంకటేశ్వరరావు, మేడిది వెంకటరత్నం, గట్ల శ్రీనివాసరావు, దికొండ నరసింహారావు, ఆర్. సురేష్, రమేష్, మేర సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి



**హనుమకొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం నుండి వరంగల్ జిల్లా (ఉమ్మడి) శాఖ అధ్వర్యంలో నిర్వహించే 5 మాసాల ఉచిత శిక్షణకు ఆరవ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గల డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ,ఎస్టీ, బి.సి నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా ఐదు మాసాల పాటు వివిధ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరిక్షలకు హన్మకొండలో గల షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు ఎస్సీ, ఎస్టీ, బి.సి అభ్యర్దుల వార్షిక ఆదాయం మూడు లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ అర్హులైన వారికి 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి హన్మకొండలో పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్.టి.సి కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్లో తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణా కాలములో రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి ఉద్యోగాల పోటీ పరీక్షలకు భోజన, వసతితో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

## మా సొంత స్థలంలో...

### అభివృద్ధి పనులను ఎలా చేపడతారు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ప్రశ్నించిన స్థల యజమాని



**బాగ్ అంబర్ పేట్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ భరత్ నగర్ బస్తీలో తమకు 25 చదరపు గజాల స్థలముందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మా స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఎంతవరకు సబబని బస్తీ నివాసి, స్థల యజమాని మహమ్మద్ రియాజ్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1979 తన తండ్రి మహ్మద్ గౌస్ ఆజాబ్ నవాబ్ వెండర్ బాలరాజు వద్ద భరత్ నగర్ బస్తీలోని ప్రభుత్వ మరుగుదొడ్ల పక్కన 84 చదరపు గజాల స్థలాన్ని కొన్నాడని తెలిపారు. అప్పటి నుండి అక్కడే ఉన్న తాము 1995లో 59 చదరపు గజాల స్థలాన్ని పక్కవారికి అమ్ముకొని మిగిలిన 25 చదరపు గజాల స్థలాన్ని మిగులుచుకుని అక్కడ మేకలను కట్టి వేసే వారమని తెలిపారు. అయితే 2002 లో ఆ స్థలంలో లైబ్రరీని నిర్మిస్తామని చెప్పి అక్కడ ఉన్న మరుగుదొడ్లను ఎమ్మెల్యే కృష్ణ యాదవ్ ఉన్నప్పుడు కూల్చివేసి పక్కనే ఉన్న మా 25 చదరపు గజాల స్థలాన్ని కూడా అందులో కలుపుకున్నారని మమ్మద్ రియాజ్ తెలిపాడు. అనంతరం జలమండలి వారు మాకు చెందిన ప్రవేట్ స్థలంలో మంచినీటి బోరును నిబంధన విరుద్ధంగా ఏర్పాటు చేశారని, దీంతో తన కోర్టును ఆశ్రయించానని తెలిపాడు. ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుందని, ఆ సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వచ్చి మాకు చెందిన ప్రైవేట్ స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి రావడం ఆయనకు ఎంత మాత్రం తగదని రియాజ్ ప్రశ్నించారు. మా 25 చదరపు గజాల స్థలాన్ని వదిలి మరుగుదొడ్లకు చెందిన స్థలంలో పనులు చేపట్టాలని రియాజ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను కోర్టుకు వెళ్తానని ఆయన తెలిపారు.

## సబ్ జూనియర్స్ బాక్సింగ్ టీం సెలక్షన్స్

### తిరుపతి జిల్లా డి ఎస్ డి ఓ సయ్యద్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్



**తిరుపతి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్స్ బాక్సింగ్ టీం సెలక్షన్ నిర్వహించారు. బుధవారం స్థానిక తుమ్మలగుంట స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు తిరుపతి జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా సబ్ జూనియర్స్ బాక్సింగ్ టీం సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా డి ఎస్ డి ఓ సయ్యద్, గౌరవ అతిధులుగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్ ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యదర్శి శ్రీధర్, ఎం హేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడలో ప్రపంచ ఛాంపియన్ మైక్ టైసన్ ని ఆదర్శంగా తీసుకొని పట్టుదల క్రమశిక్షణతో ఈ క్రీడలో రాణించాలని అన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు విశాఖపట్నం నందు జరిగే స్టేట్ చాంపియన్షిప్ నందు పాల్గొనేందుకు తిరుపతి జిల్లా బాక్సింగ్ క్రీడాకారులని ఎంపిక జరిగిందని వారు తప్పకుండా రాష్ట్ర బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారులు సెల్ ఫోన్ కి దూరమైతే క్రీడల్లోనూ మరియు వారి చదువులోనూ రానిస్తారని సూచనని ఇచ్చారు. తిరుపతి జిల్లా కోర్టు కైలాష్ ఎన్నిక జరిగిన టీం ని అనౌన్స్ చేశారు.

# పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా.




**వైరా, జనవరి 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీలో లేనివిధంగా వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నుల భారం ఎక్కువగా ఉందని, ప్రజలపై అదికంగా వేసిన ఇంటి పన్నులు భారం తగ్గించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధికంగా విధించిన ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైరా మున్సిపాలిటీ వద్ద ధర్నా చేసి మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ 2018లో వైరా మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడినప్పుడు ఇంటి పన్నులు పెరగవని, అదనపు భారం ఉండదని ప్రభుత్వం ప్రకటించి నేడు ప్రభుత్వం ఇష్టానుసారంగా ఇంటి పన్నులు భారం ప్రజలపై వేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 2018లో అభివృద్ధి పేరుతో సోమవారం గ్రామ పంచాయతీలో ఆరు గ్రామాలను విలీనం చేసి వైరా మున్సిపాలిటీని ఏర్పాటు చేసినప్పుడు నూతన మున్సిపాలిటీలకు రాష్ట్రం, కేంద్రం నుండి అధిక నిధులు వస్తాయని, అభివృద్ధి జరుగుతుందని గొప్పలు చెప్పి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ఆనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం వైరా మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేసారని, దీనివలన విలీనమైన ఆరు గ్రామాల పేద, మధ్యతరగతి ప్రజలు ఉపాధి హామీ పనులు కోల్పోయి ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ఎటువంటి పనులు లేక వైరా మున్సిపాలిటీ ప్రజలు వలస కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో అభివృద్ధి అంటే ప్రజలపై అధిక పన్నులు వేయడమా అని ప్రశ్నించారు. వైరా మున్సిపాలిటీని ఒక మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తారేమో అని ప్రజలు అనేక ఆశలు, ఆకాంక్షలతో ఎదురు చూస్తున్నారని, గత ఐదు సంవత్సరాలు కాలంలో డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్, మంచినీటి సరఫరాలో ఎటువంటి అబివృద్ధి జరగలేదని, కాని ఇంటి పన్నుల టార్గెట్ 98 లక్షల నుంచి మూడు కోట్ల రూపాయలకు పెంచారని విమర్శించారు. పెరిగిన ఇంటి పన్నులను చూసి ప్రజలకు గుండె పోటు వస్తుందని, ఒకే మాదిరిగా ఉన్న చిన్న నివాసాలకు ఇంటి పన్నులను ఐదు వందల నుంచి ఐదు వేల వరకు పెంచారని, పేద, మధ్యతరగతి కుటుంబాలు వడ్డీలకు తేచ్చి ఇంటి పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తక్షణమే అధిక ఇంటి పన్నుల వసూళ్ళను ఆపివేసి సంబంధిత పాలకవర్గం, అధికారులు పెంచిన పన్నులకు ప్రాతిపదిక ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇంటి పనులు తగ్గించే వరకు సిపిఎం పార్టీ ప్రజా మద్దతుతో ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నుల సమస్యను పై అధికారులకు తెలియజేస్తామని మున్సిపాలిటీ కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ, రూరల్ మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, రాచబంటి భత్తిరన్న, అనుమోలు రామారావు, పారుపల్లి కృష్ణారావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, ఒర్సు సితరాములు, తోట కృష్ణవేణి, పాపగంటి రాంబాబు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, చిత్తూరు మురళి, షేక్ నాగుల్ పాషా, కోట ప్రేమ్ కుమార్, నాగరాజు, కామినేని రవి, సంక్రాంతి వినయ్, షేక్ ఫాష తదితరులు పాల్గొన్నారు.

## కార్చిచ్చుల్లో చిక్కుకొన్న టెక్సాస్

### శరవేగంగా వ్యాపిస్తున్న మంటలు

### ఖాళీ చేయమని నివాసితులకు అధికారులు ఆదేశం

**టెక్సాస్,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం కార్చిచ్చుల్లో చిక్కుకొంది. ఎండిన గడ్డికి గాలి తోడవ్వటంతో మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. నివాసితులను ఖాళీ చేయమని అధికారులు ఆదేశించారు. టెక్సాస్ ఫారెస్ట్ సర్వీస్ ప్రకారం స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మంటలు వ్యాపించాయి. ఈ మంటలు దాదాపు 200,000 ఎకరాలకు విస్ఫోటనం చెందాయి. తీవ్రమైన గాలులు, ఉష్ణోగ్రత, ఎండు గడ్డి ఈ మంటలకు ఆజ్యం పోశాయి. హెంఫిల్, రాబర్ట్స్ కౌంటీలలోని కొన్ని ప్రాంతాలలో మంటలు జనావాస ప్రాంతాలను ఆక్రమించాయి. దీంతో మంగళవారం మధ్యాహ్నం ప్రజలను అక్కడి నుంచి తరలించాలని ఆదేశించారు. గాలి దిశలు మారడంతో మంటలు కొత్త దిశలలో వ్యాపిస్తున్నాయి. దీంతో 11 మిలియన్ల మంది ప్రజలకు మంగళవారం రెడ్ ఫ్లాగ్ హెచ్చరికలు జారీ చేశారు. టెక్సాస్, ఓక్లహోమా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులకు కేంద్రబిందువుగా మారాయి. ఫారెస్ట్ సర్వీస్ అధికారుల ప్రకారం.. దాదాపు 2,00,000 ఎకరాలు అంటే 780 కి.మీ అగ్నికి ఆహుతైపోయింది. చలి తీవ్రత నేపథ్యంలో బుధవారం మంటలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఆంధ్ర ప్రదేశ్‌లో కొండెక్కిన చికెన్ ధర

### కిలో చికెన్ రూ.300 పై మాటే..

**అమరావతి,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్‌లో చికెన్ రేట్ కొండెక్కింది. కేజీ చికెన్ ధర రూ.300 పలుకుతుంది. దీంతో సామాన్యులు చికెన్ తినలేని పరిస్థితి ఎర్పడింది. మార్చి వరకు కోడి కొండ మీదనే కూర్చోనున్నట్లు తెలుస్తోంది. కోళ్ల ఉత్పత్తి దారుణంగా పడిపోవడమే చికెన్ రేట్లు పెరగడానికి కారణమని వ్యాపారులు తెలిపారు. కోడి మాత్రమే కాదు కోడి గుడ్డు కూడా కొండెక్కి కిందకు దిగనంటోందని తెలుస్తోంది. గుడ్డు ధర రూ.5 పైనే నడుస్తోంది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ కూడా చికెన్ రేట్లు పెరగడానికి ఒక కారణమని తెలుస్తోంది. ఇటీవలే బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పెద్ద మొత్తంలో కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో చికెన్ రేట్ సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎదిగింది.కాగా కార్తీక మాసంలో చికెన్ రేట్లు దారుణంగా పడిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో రూ.120 నుంచి రూ.130 చొప్పున అమ్మాల్సి వచ్చిందని వ్యాపారులు వాపోయారు. దీంతో ఫారం యజమానులకు తీవ్ర నష్టాలు వచ్చాయి. అందుకే కోళ్ల పెంపకాన్ని తగ్గించినట్లు పలువురు వ్యాపారులు పేర్కొన్నారు. దాని ఫలితంగా కోళ్ల కొరత ఏర్పడి.. చికెన్ రేట్ పెరగడానికి దారి తీసింది.

## టీడీపీలో చేరనున్న లావు శ్రీకృష్ణ దేవరాయలు

**అమరావతి,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నిన్న వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. త్వరలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే నెల మొదటి వారంలో నరసరావుపేటలో జరిగే రా కదలి రా సభలో లావు శ్రీకృష్ణ దేవరాయలు టీడీపీలో చేరనున్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ జంగా కూడా టీడీపీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ క్రమంలో లావు శ్రీకృష్ణదేవరాయలు ఈరోజు సాయంత్రం చంద్రబాబు నివాసానికి వెళ్లారు. పార్టీలో చేరిక, నరసరావుపేట లోక్ సభ స్థానం నుంచి పోటీ, తదితర అంశాలపై ఆయన చంద్రబాబుతో చర్చిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా.. జంగా ఎక్కడి నుంచి పోటీ చేయాలనే అంశంపై కూడా చర్చించే అవకాశం ఉంది. మరోవైపు.. గురజాల, నరసరావుపేటలో జంగా కృష్ణమూర్తి పేర్లతో ఐవీఆర్ఎస్ సర్వే చేస్తుంది. ఇదిలా ఉంటే.. జేసీ పవన్ రెడ్డి చంద్రబాబును కలిశారు. ఆయన అనంతపురం లోక్ సభ స్థానాన్ని ఆశిస్తోన్న క్రమంలో చంద్రబాబుతో భేటీ అయ్యారు. కాగా.. అనంత లోక్ సభకు పోటీ చేయాల్సిందిగా ఇప్పటికే బీకే పార్ధసారధికి చంద్రబాబు సూచించారు. ఈ క్రమంలో.. చంద్రబాబు జేసీకి పవన్ రెడ్డికి ఏం చెబుతారన్నది ఆసక్తిగా మారింది.

## ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట

### రైతుల ప్లాట్లను రద్దు నోటీసుల కొట్టివేత

**అమరావతి,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట లభించింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. ప్లాట్లను రద్దు చేస్తూ 862మంది రైతులకు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు.దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్లాట్ల రద్దు, సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ పలువురు రైతులు హైకోర్టుకు వెళ్లారు. అయితే సీఆర్డీఏ చట్టంలో మార్పులు చేశామని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నోటీసులు, ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.


## టెన్త్ పరీక్షకు పక్కాగా ప్రణాళిక

### ముందస్తు ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ

**ఆదిలాబాద్,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.పరీక్షలను సజావుగా నిర్వహించాలని, కేంద్రాల్లో విద్యార్థులకనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్సెస్సీ పరీక్షలకు జిల్లాలో అవసరమైన పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష పేపర్లను భద్ర పర్చడానికి పోలీసు స్టేషన్‌లో ట్రంక్ బాక్సులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 8గంటలకు సీఎస్‌లు, డీఓ లు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఉండి సెట్ ద్వారా తెలియజేసిన ఆదేశాలు పాటించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. అధికారులు పరీక్ష కేంద్రాలను ముందుగా సందర్శించి స్టేషనరీ, ఫర్నిచర్, తాగునీరు, శానిటేషన్ సౌకర్యాలను పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారులు, తాసిల్దార్లు, ప్రాథమిక ఆరోగ్యంకేంద్రం అధికారులకు సమాచారం ఇచ్చి వారి నుంచి సహాయం తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో సీఎస్‌లు, డీవోలు విద్యార్థుల సంఖ్య అధారంగా గదులు ఏర్పాటు చేసుకోవాలని, సరిపడా ఇన్విజిలెటర్లను నియమించుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు వారు బోధించే స్జబెక్ట్ రోజు డ్యూటీలు రాకుండా చూడాలని, పరీక్ష హాలులోకి విద్యార్థులను పంపించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

# కబ్జాలకు సహకరిస్తున్న కార్పొరేటర్







**బోడుప్పల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కులు, సుద్ధకుంట, అన్మాస్ కుంట, ప్రభుత్వ స్థలాల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి, దేవేందర్ నగర్, సర్వేనెంబర్ 63/1లో హెచ్.ఎం.డి.ఏ. హుడా లేఔట్ లో 60 ఫీట్ల రోడ్డు కబ్జాలు చేసిన స్థానిక కార్పొరేటర్ పట్టించు కోకో కపోవడంతో, ఇదే సర్వే నెంబర్లు గుడి గోపురాలతో ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది అప్పటి పెద్దలు గుడిలకు ఉండాలని నిర్ణయించినారు. కానీ గుడి గోపురాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు కబ్జా చేసి రోజుకోచోట నిర్మాణాలు చేస్తున్న స్థానిక కార్పొరేటర్ ఎలాంటి అధికారులకు, ఫిర్యాదులు చేయకుండా చోద్యం చూస్తున్నాడంటే వీరికి కూడా ఎంతో కొంత ముడుపులు ముట్టినట్టుగా గమనించొచ్చు, వీరి కనుసైగల్లోనే కబ్జాలు జరుగుతున్నాయని మా యొక్క అనుమానం, సర్వేనెంబర్ 63/26 నుండి 63/38 వరకు అక్కడక్కడ అక్రమ నిర్మాణ జరుగుతున్న ఇక్కడ పట్టించుకునే నాయకుడు లేకుండా విచ్చలవిడిగా భూ కబ్జాదారులు చెలరేగిపోతున్నారు. మల్లాపురం వెళ్లే ప్రధాన రహదారిలో రెండువైపులా, స్థానిక నాయదితో కోర్టు ఆర్డర్ కాపిలు తెచ్చి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేస్తున్నారు. వీరిపై అధికారులు చూచి చూడనట్టుగా ఉండడంతో రోజుకో చోట నిర్మాణాలు చేసుకుంటూ కోట్లకు పడిగెత్తుతున్నారు. స్థానిక పాలకవర్గం ఇక్కడ ఇన్ని జరుగుతున్న అక్రమాలపై ఏ ఒక్క నాయకుడు కార్పొరేటర్లు స్పందించక పోవడంతో భూకబ్జాదారులకు అడ్డు లేకుండా పోతుంది. వివిధ కార్పొరేటర్ల ప్రాంతాలలో కూడా పార్కులు కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాలు జరుగుతున్నందున ఇటువైపు ఎవరు స్పందించకపోవడం అందరూ కలిసి కార్పొరేషన్ ఆదాయాన్ని గండి కొట్టి ప్రభుత్వ స్థలాలు లేకుండా పోతున్నాయి. సుద్ధ కుంట, అన్మాస్ కుంటలు, సర్వే చేసి హద్దులు పాతాలని అధికారులకు తెలుపడం జరిగింది. దోచుకున్నోడు దోచుకున్నంత, అనే విధంగా చెలరేగిపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి పూర్తిగా ప్రభుత్వ స్థలాన్ని ఆధీనంలోకి తీసుకోవాలని, ఈ భూకబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తేనే, భూ కబ్జాదారులు కు అడ్డుకట్ట వేయవలసిందిగా అధికారులకు రాతపూర్వకంగా మరోసారి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు వై బాలరాజ్ గౌడ్, సలహాదారులు ఏనుగుల. లక్ష్మయ్య, బద్దుల. సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాపోలు. శంకరయ్య, కోశాధికారి ఈగ. వెంకటేష్ ముదిరాజ్, చీరాల. జంగయ్య, రాపోలు రామస్వామి, బోడగల్ల సదానంద్, తలారి కృష్ణ యాదవ్, ఎర్ర మైసి గారి. ఐలయ్య, దొంకిని. హరినాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిని అడ్డుకున్న మైనారిటీలు

### ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన అభివృద్ధి పనులను చేపట్టాలని డిమాండ్



**బాగ్ అంబర్‌పేట్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట డివిజన్‌లోని భరత్ నగర్ బస్తీలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డిని స్థానిక ముస్లిం మైనార్టీ ప్రజలు అడ్డుకున్నారు. కేంద్రమంత్రి బస్తిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై తమ అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా పనులను ప్రారంభించడానికి రావడం పట్ల వారు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. గతంలో భరత్ నగర్ బస్తీలోని ఈ స్థలంలో ప్రభుత్వ మరుగుదొడ్లు ఉండేవని, అవి నిరుపయోగంగా మారడంతో వాటిని కూల్చి అక్కడ స్థానిక ప్రజల సౌకర్యార్థం లైబ్రరీని నిర్మిస్తామని చెప్పారని స్థానిక ముస్లిం ప్రజలు తెలిపారు. అయితే ఇప్పుడు ఒక వర్గానికి అనుకూలంగా కేంద్ర మంత్రి ఇక్కడ పనులు ప్రారంభించాలని చూస్తున్నారని, స్మశానము నుండి వచ్చే వారు స్నానాలు చేయడానికి వీలుగా ఇక్కడ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిసిందని వారు తెలిపారు. ఇరు మతాల వారికి సమ్మతి అయిన విధంగా బస్తీలో భవనాన్ని నిర్మించాలని, ముఖ్యంగా భవనంలో లైబ్రరీ, మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం, బస్తీ దవఖానలాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. దీనిపై స్పందించిన కిషన్ రెడ్డి ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇవ్వడంతో మైనార్టీ ప్రజలు శాంతించారు. ఈ కార్యక్రమంలో కంపాస్ ఎడ్యుకేషన్ సొసైటీ వెల్ఫేర్ సభ్యుడు మహమ్మద్ అలీ, మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్ ఖాజా, రహీం సాబ్, ఖదీర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో ఉద్యమకారులది...

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల గతేనా..!

- ఇంకెంతకాలం అవమానాలు భరించాలి
- అధికార పార్టీలో చేరెందుకు సన్నాహాలు
- కాంగ్రెస్ పెద్దలతో సంప్రదింపులు

**అంబర్ పేట్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అంబర్ పేట నియోజక వర్గానికి చెందిన ఉద్యమకారులలో కొందరు బిఆర్ఎస్ పార్టీ అధిష్టాన వర్గం వైఖరితో తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేశారు.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు హైదరాబాద్, దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన నిరాహార దీక్షలు రాస్తారోకో, రైలు రోకో, వంట వార్పు సకల జనుల సమ్మె లాంటి ఎన్నో పోరాటాల్లో ఉద్యమకారులు పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు. వీరిలో కొంత మందిపై పోలీస్ కేసులు సైతం నమోదయ్యాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో ఉద్యమకారులు సంతోషానికి అవధులు లేకుండా పోయింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని భావించిన వారికి నిరాశ ఎదురైంది. అంబర్ పేట నియోజకవర్గం నుండి పార్టీ బులోపేతానికి, పార్టీ నిలిపిన అభ్యర్థుల విజయానికి ఉద్యమకారులు కృషి చేసిన వారికి పార్టీ పదవులు గాని, నామినేషన్ పదవులు గాని దక్కలేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ సులోచన ముక్తవరం సుశీల రెడ్డి, పాక చందర్ చిట్టెడి నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీవన్ గౌడ్, మహమ్మద్



తెలంగాణ ఉద్యమం సందర్భంగా అరెస్ట్ అయిన మహిళ నాయకులు

నశీర్, తట్ట సుధాకర్‌తో పలువురికి బిఆర్ఎస్ అధిష్టాన వర్గం పార్టీ పదవులు, కార్పొరేషన్ పదవుల్లో స్థానం కల్పించలేదనే విమర్శలు ఆరోపణలు వచ్చాయి. కనీసం ఉద్యమకారులకు నియోజకవర్గంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు సైతం ఆహ్వానాలు అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పార్టీ వైఖరిని నిరసిస్తూ ఇప్పటికే చిట్టెడి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీలో శ్రీనివాస్ రెడ్డి,తట్ట సుధాకర్ లు అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు. వీరి బాటలోనే మరి కొంతమంది ఉద్యమకారులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇందులో భాగంగా ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డితో ఉద్యమకారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

## తిరుగువారంతో మేడారం జాతర ముగింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** ఆతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం నిర్వహించే తిరుగువారంతో జాతర ముగుస్తోంది. ఈ తిరుగువారం కార్యక్రమానకి అధికారులు, పూజార్లు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజారులు పూజా మందిరాలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పూజారులు వాటికి తాళాం వేస్తారు. మండమెలిగే పండుగతో మొదలైన సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారంతో ముగుస్తుంది. మళ్లీ వచ్చే ఏడాది మినీ జాతర సందర్భంగా ఈ సామగ్రిని బయటకు తీసి పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. దాదాపు కోటిన్నర మంది దర్శించుకున్నారు అని సమాచారం. బుధవారం పూజలందుకున్న దేవతలు.. తిరుగువారం చేయడంలో జాతర ముగుస్తుంది.నాలుగు రోజుల్లో కోటి 45 లక్షల మంది మేడారం వచ్చినట్లు అధికారులు తెలిపారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ జాతరలో కీలక ఘట్టమైన సమ్మక్క వన ప్రవేశంతో ముగుస్తుంది. వన దేవతలు గద్దెలు విడిచే సమయంలో వర్షం కురవడం ఈ జాతర విశేషం. దీంతో ప్రజలు శుభ సూచకంగా భావిస్తారు.

## బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు!!

### బీజేపీలో చేరనున్న ఇద్దరు ఎంపీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడానికి రెడీ అయ్యారు. నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ కాషాయ కండువా కప్పుకోనున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ గత కొద్ది రోజులుగా పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న ఆయన తాజాగా కాషాయ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు. గురువారం బీజేపలో చేరనున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ బీ ఫామ్ పై పోటీ చేసిన పోతుగంటి రాములు.. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 1,89,748 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అటు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కూడా పార్టీ అధిష్టానంపై గర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బీజేపీ గూటికి చేరనున్నట్లు సమాచారం. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన బీబీ పాటిల్ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావుపై 6,229 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

## కాపులకు సీట్లు కేటాయించాలి

### కాపు ఉద్యమ జేఏసీ డిమాండ్

**అమరావతి,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** విశాఖలో కాపు ఉద్యమ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన కాపు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. విశాఖ జిల్లా కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్ మాట్లాడుతూ, కాపులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాపు జాతి కోసం చిత్తశుద్ధితో పోరాటం చేసామని.. ఎన్నికల సమయంలో తమ ఓట్లు మీకు కావాలి కాబట్టి తమ ఇబ్బందులు గుర్తించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను కోల్డ్ స్టోరేజ్ నుంచి బయటకు తీయాలని పేర్కొన్నారు. కాపు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ముద్రగడ పద్మనాభంకు ఎవరు సముచిత స్థానం కలిపిస్తారో వారికి మద్దతిస్తామని తోట రాజీవ్ తెలిపారు.తమకు ఇచ్చిన పథకాలన్నీ కలిపి కాపులకు ఇంత ఇచ్చామని సీఎం జగన్ చెబుతున్నారని అన్నారు. అనేక కాపు భవనాలు ఇంకా పునాది దశలోనే ఉండిపోయాయని.. జిల్లాల విభజన సమయంలో కాపు నాయకులు పేర్లు పెట్టాలని కోరితే ఒక్కపేరు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వాలు అయినా.. కాపుల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. రాజకీయ పార్టీలు కాపుల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలని ఆయన కోరారు.కాపు జేఏసీ ఏ పార్టీకి అనుకూలం కాదని తోట రాజీవ్ తెలిపారు. జనాభా దామాషా ప్రకారం.. తమకు 27 శాతం సీట్లు కేటాయించాలని%ా% ఈ పరిస్థితి ఏ పార్టీలోను లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో ఒక్క సీటు కాపులకు ఇవ్వలేదని మండిపడ్డారు. కాపుల సమస్యలు పోరాటం చేసిన వారికి సీట్లు ఇవ్వాలన్నారు. కాపు కులాన్ని రాజకీయ నాయకులు కరివేపాకులా చూస్తున్నారని.. 2014లో ముద్రగడ పద్మనాభం సారథ్యంలో ఉద్యమం చేసి కాపులకు 5 శాతం రిజర్వేషన్ ఇస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని విశాఖ జిల్లా కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్ గుర్తు చేశారు.

## వైసిపికి ఎంపి మాగుంట బిగ్ షాక్

### పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన

**ఒంగోలు,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** ప్రకాశం జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజీనామా చేయనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఆయన ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ మాగుంట కుటుంబానికి ప్రకాశం జిల్లా రాజకీయ జన్మనిచ్చిందన్నారు. మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాకు వచ్చి 33 సంవత్సరాలు గడిచాయన్నారు. 8 సార్లు పార్లమెంట్, 2 సార్లు అసెంబ్లీ, ఒకసారి ఎమ్మెల్సీకి పోటీ చేశామని, మాగుంట కుటుంబానికి అహం లేదు.. ఆత్మగౌరవం ఉందని.. గౌరవాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తాడని ఆయన ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల వైసీపీని వీడుతున్నామన్నారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. తనకు జగన్మోహన్ రెడ్డి సహాయసహకారాలు అందించారని.. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. వైసీపీ అధిష్టానం ఒంగోలులో మాగుంటని దూరంపెట్టింది. ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని సీఎం జగన్ తెరపైకి తెచ్చారు. వైసీపీలో పరిణామాలపై మాగుంట శ్రీనివాసులు రెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఈ రోజు ఆయన మీడియా సమావేశంలో ప్రకటించారు. మార్చి మొదటి వారంలో మాగుంట టీడీపీలో చేరనున్నట్లు సమాచారం.

## విద్యార్థుల్లో ఒత్తడి తగ్గించేలా చర్యలు

**నల్లగొండ,ఫిబ్రవరి28(నిఘా న్యూస్):** జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులను డిఇవో ఆదేశించారు. అలాగే పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మానసికంగా వారిని సిద్ధం చేయాలన్నారు. పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com